# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 2, సంచిక 2 | జనవరి, 2022 | పుటలు 24


## ఈ సంచికలో...


| | |
|---|---|
| 2 | సమాజ వార్తవాహిని |
| 3-5 | కీర్తి కిరీటాలు |
| 6 | సంపాదకీయం |
| 6 | ముఖాముఖీ |
| 7 | బహిరంగ వేదిక |
| 8-9 | ఆలంబన క్షేత్రం |
| 10 | తెలంగాణ |
| 11-12 | ఆంధ్ర ప్రదేశ్ |
| 13-14 | ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ |
| 14 | ఢిల్లీ |
| 14 | ఛత్తీస్ గఢ్ |
| 15-16 | కలం స్నేహితులు |
| 17 | వివాహ వేదిక |
| 18 | మన యూట్యూబర్స్ |
| 19 | ఆరోగ్యమస్తు |
| 20 | సౌందర్యమస్తు |
| 21 | ప్రతిభాస్థలి |
| 22 | భువన కరణం |
| 23 | మన సంపదలు |
| 24 | ఐక్యవేదిక విశేషాలు |





## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే.

ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీలో).

SISTAKARANAM IKYAVEDIKA
శిష్టకరణం ఐక్యవేదిక

www.skiv.online

# సమాజ వార్తవాహిని

## శిష్ట కరణ కుల చరిత్ర లో సువర్ణ లిఖిత అధ్యాయం

జాతీయ ఓబీసీ హియరింగ్ లో మన కుల గళాన్ని వినిపించిన శ్రీ డీవీ కృష్ణారావు, శ్రీ పొలుమహంతి ఉమామమహేశ్వర్ రావు.

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ఉమ్మడి రాష్ట్రాలకు కలిసి ఓబీసీ సాధనకై గళం విప్పిన మన కుల అగ్రనేతలు.

ఈ సువర్ణ ఘట్టంలో డిల్లీ లో గర్జించిన కుల అగ్రనేతలు శ్రీ డీవీ కృష్ణారావు తో తెలంగాణ రాష్ట్ర అడిషనల్ ప్రధాన కార్యదర్శి శ్రీ మోటూరి నారాయణరావు తో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్ట కరణ సంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమా మహేశ్వర రావు, సర్వ శ్రీ బెలగాం జయబాబు, ఏవీ నాగార్జున పట్నాయక్, మురహరి సింహగిరి పట్నాయక్, లక్ష్మణ దాస్, శ్రీనివాసరావు, ఢిల్లీ నుండి శ్రీ వెంకుమహంతి మోహన రావు, శ్రీ నౌపడ సత్యన్నారాయణ హజరవటం, మన ఉమ్మడి రాష్ట్రాలకు కలిసి ఓబీసీ సాధనకై డిల్లీ లో సుధీర్ఘ చర్చ జరిగింది. జాతీయ వెనుకబడిన కులాల కమిషన్ కూడా మనపై సానుకూల దృకృథం కలిగి ఉండటం మన అందరి అదృష్టంగా భావిస్తున్నాము. త్వరలోనే ఓబీసీ జాబితాలో మన శిష్ట కరణ సామాజిక వర్గాన్ని కేంద్ర ప్రభుత్వం చేర్చాలని ఆశిస్తున్నాము.

వీరికి "లేఖ" తరుపున శుభాభినందనలు.










### శ్రీమతి అమ్మడమ్మకు అశ్రు నివాళి

యావత్తు శిష్టకరణ జాతి హక్కుల కోసం న్యూఢిల్లీ కి చేరుకున్న కొన్ని గంటలకే శ్రీ డీవీ కృష్ణారావు మాతృమూర్తి శ్రీమతి శకుంతలమ్మ దైవ సాన్నిధ్యం చేరారన్న వార్త అందరినీ దుఃఖసాగరంలో ముంచెత్తింది. శ్రీకాకుళం జిల్లా జలుమూరు వాస్తవ్యులు డబ్బీరు శకుంతలమ్మ (అమ్మడమ్మ) పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు జాతీయ శిష్ట కరణ బంధువర్గం సభ్యులందరి తరపున 'లేఖ' ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.



## ప్రపంచ శిష్టకరణం డైరెక్టరీ 2022

ప్రముఖ శిష్టకరణ దిగ్గజం శ్రీ సదాశివుని లక్ష్మణరావు ప్రపంచ శిష్టకరణం డైరెక్టరీ 2022 ను సృష్టించే బృహత్కర కార్యక్రమం చేపట్టారు.

ఇది జనాభా లెక్కలు/లెక్కింపు కోసం కాదని, మరియు ఏ అసోసియేషన్ కు అనుబంధంగా నిర్వహించుట లేదని పేర్కొంటూ, తమ కుటుంబ వివరాలను దిగువ ఫార్మెట్ లో నేరుగా తన వద్దకు పంపమని మన కమ్యూనిటీ సభ్యులను అభ్యర్థించారు:

1) కుటుంబ పెద్ద పూర్తి పేరు (ఇంటిపేరుతో కూడా)
2) వయసు, సం.లో (పుట్టిన తేదీ ఇవ్వకూడదు)
3) ఊరు
4) జిల్లా
5) రాష్ట్రం
6) దేశం
7) పెద్దలు ఆడవారు
8) పెద్దలు మగవారు
9) మొత్తం పెద్దలు..
10) పిల్లలు ఆడవారు
11) పిల్లలు మగవారు
12) మొత్తం పిల్లలు
13) మీ మొబైల్ ఫోన్ నెం
14) మీ పోస్టల్ అడ్రస్

- మీ వివరాలతో రిప్లైకార్డు ఈ చిరునామాకు పంపండి

S Lakshmana Rao
Flat 301, Ashiana Paradise,
FCI Layout, PM Palem
Visakhapatnam-530041 AP.

- రిప్లైకార్డుపై ప్రత్యేకంగా ఇచ్చిన రిజిస్ట్రేషన్ నెంబరు పంపబడుతుంది.

- ఈ కార్యక్రమం 14-12-2021 నుండి ప్రారంభమై 31-03-2022 వరకు జరుగుతుంది. అంతవరకు వచ్చిన వివరాలతో ప్రపంచ శిష్టకరణం డైరెక్టరీ 2022 తయారుచేయ బడుతుంది.

- శిష్టకరణా లందరు పోస్టుకార్డు ద్వారా పంపించగలరు. విదేశాల్లోనున్న వారు మాత్రం ఈమెయిల్లో lakshmanas3202@gmail.com కు పంపించగలరు.

శ్రీ లక్ష్మణరావు తన సందేశంలో ఈ క్రింది అంశాలను కూడా స్పష్టం చేశారు:

- ఎటువంటి ఫీజుగాని, ఛార్జీలుగాని లేవు. పూర్తిగ ఉచితం.

- ఇది పూర్తిగా స్వచ్ఛందం మాత్రమే. మీ వివరాలు ఇవ్వడానికి మీకు ఆసక్తి లేనట్లయితే, మీరు పంపాల్సిన అవసరం లేదు.


- అడిగిన వివరాలు మినహా, ఇతర సమాచారం ఇవ్వరాదు.

- ఈ ప్రాజెక్టు ఖర్చులు శ్రీ లక్ష్మణరావు స్వయంగా భరిస్తారు. అవసరమైతే, వివరాల కోసం తన సమీప బంధువులను, కొందరు శిష్టకరణం నాయకులను సంప్రదించవచ్చు.

ఈ సందేశాన్ని శిష్టకరణాలందరికీ, ముఖ్యంగా వాట్సప్/నెట్ కనెక్షన్ లేని మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న వారికి దయచేసి అందించాలని, పోస్ట్ కార్డ్ ద్వారా మాత్రమే పంపమని కోరాలని ఆయన అభ్యర్థించారు.

ఒక మోడల్ పోస్ట్ కార్డ్ కూడా ఇవ్వడం జరిగింది.

ప్రపంచవ్యాప్తంగా భవిష్యత్ తరాల శిష్టకరణాలకు ఒక ఉత్తమ వనరును సృష్టించే ఈ ప్రాజెక్టు గొప్ప విజయాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరి మద్దతును "లేఖ" అభ్యర్థిస్తుంది.


తేది 14-12-2021
ప్రపంచ శిష్టకరణం డైరెక్టరీ 2022 గురించి నా వివరాలు పంపుచున్నాను.
① కుటుంబ పెద్ద పూర్తి పేరు (ఇంటి పేరుతో సహా) FAMILY HEAD NAME, SADASIVUNI. LAXMAN RAO
② వయసు (Age) : 59 సంవత్సరాలు YRS
③ ఊరు (Town) : VISAKHAPATNAM
④ జిల్లా (District) : VISAKHAPATNAM
⑤ రాష్ట్రం (STATE) : A.P.
⑥ దేశం (COUNTRY) : INDIA
⑦ పెద్దలు (ఆడవారు) ADULTS WOMEN :- 1
⑧ పెద్దలు (మగవారు) ADULTS MEN - 2
⑨ మొత్తం పెద్దలు (ADULTS TOTAL) — 3
⑩ పిల్లలు (ఆడ) CHILDREN GIRLS — 0 (Below 18 years)
⑪ పిల్లలు (మగ) CHILDREN BOYS — 0
⑫ పిల్లలు మొత్తం (TOTAL CHILDREN) — 0
⑬ మొబైల్ ఫోన్ నెం. PHONE 9247783307
⑭ చిరునామా (ADDRESS)
S. Lakshmana Rao
Flat 301, Ashiana Paradise, FCI layout,
-530041 AP

# కీర్తి కిరీటాలు

## శ్రీ నాగుమంత్రి కృష్ణానంద్ పదవీవిరమణ మహోత్సవం

విశాఖపట్నం జిల్లా పూడిమడక హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ నాగుమంత్రి కృష్ణానంద్ పట్నాయక్ గారు 30-11-2021 నాటి పదవీవిరమణ సందర్భంగా గ్రామస్తులు, స్కూలు సిబ్బంది, విద్యార్థులు ఎంతో ఘనంగా ఉత్సవము, ఊరేగింపు నిర్వహించారు. సిబిఐ మాజీ జేడి శ్రీ లక్ష్మీనారాయణగారు ముఖ్యఅతిథిగా హాజరయినారు.

మన్ననలందుకున్న మన శిష్టకరణ ఉపాధ్యాయుడు శ్రీ కృష్ణానంద్ గారికి "లేఖ" అభినందనలు.





## డాక్టరేట్ అందుకున్న శ్రీ జి.కె. పట్నాయక్

ఆంధ్ర విశ్వవిద్యాలయం డిపార్ట్‌మెంట్ హెచ్ఆర్ఎం, కామర్స్ మేనేజ్ మెంట్ విభాగంలో పరిశోధన చేసిన జి.కె. పట్నాయక్‌కు పిహెచ్‌డి లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి పిహెచ్‌డి ప్రొసీడింగ్ ను పట్నాయక్ అందుకున్నారు. ఆ విభాగం ఆచార్యులు పి. అరుణ్‌కుమార్ పర్యవేక్షణలో విజయవంతంగా పరిశోధన చేసారు. జి.కె. పట్నాయక్ ఆదిత్య బిజినెస్ స్కూల్ లో మేనేజ్ మెంట్ విభాగంలో ఫాకల్టీ మెంబర్ లెక్చరర్ ఇన్ మేనేజ్ మెంట్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు.




## అమెరికా అఫ్ బుక్ అఫ్ రికార్డ్స్ లో సిక్కోలు కరణం

బియ్యపు గింజపై, పక్షి వెంట్రుకలపై అద్భుత కళాఖండాలు రూపొందించిన సూక్ష్మ కళాకారుడు, వాడ రాహుల్ పట్నాయక్ అమెరికా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించాడు. అరసవల్లిలో నివాసం ఉంటున్న పట్నాయక్ బియ్యపు గింజపై జాతీయ పతాకం, దుర్గాదేవి, అబ్దుల్ కలాం, సోనూసూద్ తదితర చిత్రాలు రూపొందించాడు. ఈ నేపథ్యంలో ఆయన చిత్రాలను అమెరికా సూపర్ రిజల్ట్స్ గుర్తించి జాతీయ స్థాయి అవార్డు ప్రకటించింది.



## మేజిక్ సాగర్ నటించిన రుబాబు పోస్టర్ రిలీజ్

రుబాబు సినిమా పోస్టర్ రిలీజ్ అయ్యింది. ఈ సినిమాలో శ్రీ మేజిక్ సాగర్ గారు హీరోయిన్ కి తాతగారు గ నటించారు. లేఖ అభినందనలు.




## రివైవల్ ఐ.ఈ. వారిచే డా. భీమారావుకి సన్మానం

ఐ.ఈ. కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన సందర్భంగా డాక్టర్ రఘుపాత్రుని భీమారావు గారిని ఒడిశా రాష్ట్ర కేంద్రంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ రివైవల్ బృందం సత్కరించింది.

శిష్టకరణ లేఖ డాక్టర్ భీమారావుగారికి అభినందనలు తెలియజేస్తోంది.



## మానాపురం సత్యనారాయణ గారికి "కళా సామ్రాట్" బిరుదు

గుంటూరుకు చెందిన మునిపల్లె నాటక పరిషత్ వారు, నవంబర్ 15, 16 తేదీలలో, అన్నమయ్య కళావేదిక, బృందావన్ గార్డెన్స్ లో నిర్వహించిన ద్వితీయ ఆహ్వాన నాటకోత్సవ కార్యక్రమంలో మానాపురం సత్యనారాయణ గారికి "కలసామ్రాట్" బిరుదుతో సత్కరించారు.



## వాయిస్ ఆఫ్ గాజువాక ప్రతినిధిగా శ్రీ సత్యారావు

కలంస్నేహితులు-కళావేదిక గ్రూపు వ్యవస్థాపకులు శ్రీ బలివాడ సత్యారావు గారు వాయిస్ ఆఫ్ గాజువాక (ఫెడరేషన్ ఆఫ్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్స్ ఆఫ్ గాజువాక) కు అమరావతినగర్ కు ప్రతినిధిగా ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబరుగా ఎన్నికయినందుకు అభినందనలు.



# కీర్తి కిరీటాలు

## రక్తదాన శిబిరంలో డా. సురేష్ బాబు

తేరా పంత్ మహిళా మండలి మరియు ఇతర తేరాపంత్ సంస్థలు, రోటరీ క్లబ్ సంయుక్తంగా కలిసి 12 -12-2021న విశాఖపట్నంలోని అల్లిపురం తేరా పంత్ భవన్‌లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్నందుకు డాక్టర్ కుప్పిలి సురేష్ బాబుగారికి అభినందనలు తెలియజేద్దాం.



## జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులుగా శ్రీ సూర్యప్రసాద్



గాజువాక వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సర్వసభ్య సమావేశంలో, అధ్య క్షులుగా సీనియర్ జర్నలిస్టు. కుప్పిలి సూర్యప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 26 ఏళ్లుగా వివిధ పత్రికల్లో ప్రసాద్ జర్నలిస్టుగా పనిచేసి, అనేక ప్రజా సమస్యలపై తన కలం ద్వారా ప్రభుత్వం దృష్టికి శ్రీసుకెళ్లి, పరిష్మారానికి కృషి చేశారని సభ్యులు కొనియాడారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ. జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతు పాటుపడతానని హామీ ఇచ్చారు. ఈ సమావేశానికి మల్కాపురం, స్టీల్‌ప్లాంట్, పెదగంట్యాద, కూర్మన్నపాలెం, నాతయ్యపాలెం, ఆటోనగర్ తదితర ప్రాంతాల్లో వివిధ పత్రికల్లో పనిచేస్తున్న జర్బలిస్టులు హాజరై, మిగిలిన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

## పైడితల్లి బోర్డు ట్రస్ట్ మెంబెర్ గా శ్రీమతి పార్వతి

శిష్టకరణ ప్రముఖవ్యక్తి విజయనగరం వాస్తవ్యురాలు శ్రీమతి బలివాడ పార్వతి గారు విజయనగరం శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యురాలిగా నియమితులైన సందర్భంగా అభినందనలు తెలియజేద్దాం. మరిన్ని రాజకీయపదవులు అందుకోవాలని లేఖ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నది.

## డా. అన్వేష్ కు బంగారు పతకం

ఇటీవల జరిగిన కాన్వొకేషన్‌లో చెన్నైలోని శ్రీరామచంద్ర మెడికల్ కాలేజీలో నియోనాటాలజీ సూపర్ స్పెషాలిటీ కోర్సునందు (దేశంలో మొత్తం 35 సీట్లు మాత్రమే ఉన్న మూడేళ్ల డిఎం కోర్సు) ప్రతిభ చూపి గోల్డ్ మెడల్ పొందినందుకు విశాఖపట్నంకు చెందిన డాక్టర్ అమితి అన్వేష్ గారిని అభినందిద్దాం. గౌరవనీయులైన తమిళనాడు గవర్నర్ శ్రీ ఆర్ ఎన్ రవి గారి నుండి బంగారు పతకాన్ని అందుకున్న డాక్టర్ అన్వేష్ గారు డాక్టర్ స్వాతి వాసంతి గారి భర్త, మరియు ప్రముఖ శిష్టకరణం నాయకుడు దివంగత ఎ వి జగన్నాధ రావు పట్నాయక్ గారి అల్లుడు. డాక్టర్ అన్వేష్ గారు ఇప్పుడు విశాఖపట్నంలోని ఆరిలోవలోని రెయిన్‌బో హాస్పిటల్స్‌లో తన సేవలను అందిస్తున్నారు.

ఈ నేపథ్యంలో శ్రీమతి కూరాడ పావని, శ్రీ హరిబాబు బలివాడ, మరియు విశాఖ జిల్లా శిష్టకరణాలు వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి.వి.టి.రమణారావు గారి ఆధ్వర్యము లో గాజువాక శిష్టకరణ సంఘం కార్యవర్గ సభ్యులు లు కలిసి అన్వేష్, వాసంతి దంపతులను సత్కరించారు.







## శ్రీ వాసుదేవరావు గారి "వెన్నెల వాన" ఆవిష్కరణ

విజయనగరం జిల్లా పార్వతీపురం లో ఆదివారం 12-12-2021 నాడు ఉదయం 10 గంటలకు స్నేహకళాసాహితివారి ఆధ్వర్యంలో మన శిష్టకరణ కవి రచయిత శ్రీ రావిపల్లి వాసుదేవరావు గారి పుస్తకం వెన్నెలవాన ఆవిష్కరణ సభ జరిగినది. ముఖ్యఅతిథిగా ప్రముఖ శిష్టకరణకవి శ్రీ బెలగాం భీమేశ్వరరావుగారు హాజరవగా, మరొక కవి శ్రీ బి వి పట్నాయక్ గారు పుస్తకాన్ని పరిచయంచేస్తూ ప్రసంగించారు. శ్రీ రావిపల్లి వాసుదేవరావుగారికి అభినందనలు. మరిన్ని రచనలుచేసి మరిన్ని చక్కని పుస్తకాలు ప్రచురించాలని లేఖ కోరుకుంటుంది.




## సీనియర్ సిటిజన్స్ ట్రెజరర్ గా శ్రీ రమణారావు ఎన్నిక

విజయనగరం జిల్లా సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ కి ట్రెజరరుగా ఎన్నికకాబడి 13-12-2021 నాడుప్రమాణ స్వీకారం చేసిన మన శిష్టకరణ ప్రముఖులు శ్రీ బలివాడ వెంకట రమణారావు (ఎడమనుంచి మూడో వ్యక్తి) గారికి అభినందనలు తెలుపుదాం. మరిన్ని పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నాము.



## ఐహెచ్ ఆర్ ఎ అసోసియేట్ ప్రెసిడెంట్ గా శ్రీ రేగ సురేష్



విజయనగరం జిల్లా, గజపతినగరం తాలూకు, పురిటిపెంటకు చెందిన మన శిష్టకరణం నాయకులు శ్రీ రేగ సురేష్ - గోవింద్ (రేగ అప్పల నరసింహులు వారి కుమారుడు) అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం, ఇండియా వారి 14-12-2021 జాబు ప్రకారం ఆ సంస్థ ఎ.పి. అసోసియేట్ ప్రెసిడెంట్ గా నియమితులయ్యారు. లేఖ తరపున హృదయపూర్వక అభినందనలు.

# కీర్తి కిరీటాలు

## కుమారి లాస్యకు స్టేట్ 2వ ర్యాంక్



తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 493/500తో రెండో ర్యాంక్ సాధించినందుకు కుమారి ఆర్. లాస్యకు అభినందనలు. ఆమె కూకట్ పల్లి లోని తపస్య కళాశాలలో ఎం.ఈ.సీ చదువుతోంది.

ఆమె తల్లిదండ్రులు శ్రీ రేగువలస అమర్ నాథ్, ఆడిట్ ఆఫీసర్, ఎజి కార్యాలయం హైదరాబాద్ మరియు శ్రీమతి డాలీ వురిటి, ఎడ్యుకేషనలిస్ట్. వీరు హైదరాబాద్ లోని మియాపూర్ లో గోపాల్ నగర్ కు చెందినవారు.

## చి. శృతి పట్నాయక్ కు నంది అవార్డు

సిటిజెన్'స్ వెల్ఫేర్ ప్రైడ్ ఇండియా కల్చరల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో, ఇఛ్ఛాపురం వెంకటేశ్వర డాన్స్ అండ్ మ్యూజిక్ అకాడమీ నాట్య గురువు చి. శృతి పట్నాయక్ నంది అవార్డు అందుకున్నారు.



## రిపబ్లిక్ డే పెరేడ్ కి నాట్యగురు శ్రీకాంత్ జట్టు ఎంపిక

26-1-2022న న్యూఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పాల్గొనేందుకు ఆయన శాస్త్రీయ నృత్యకారుల బృందం ఎంపికైనందున, కూచిపూడి నాయకులు మరియు నాట్య గురువు, శ్రీకాకుళానికి చెందిన శ్రీ రఘుపాత్రుని శ్రీకాంత్‌ను అభినందిద్దాం. 60 జట్లలో 37 జట్లు మాత్రమే ఎంపిక కాగా, వాటిలో అతని బృందం ఒకటి. అతనికి మరియు అతని బృందానికి ఆల్ ది బెస్ట్.



## శ్రీమతి రాధా పట్నాయక్ వ్యాసం ఈనాడు లో

శ్రీమతి రఘుపాత్రుని రాధా పట్నాయక్ వ్యాసం ఈనాడు లో 19/12/21 న సంపాదికీయం ప్రక్క ముఖ్య వ్యాసంగా ప్రచురితమైనది. "నియంత్రణల నుంచి సరళీకరణ వైపు" అన్న శీర్షిక పై సరళముగా అందరికి అర్థం అయ్యేట్టు రాశారు. వారు ప్రపంచ వాణిజ్య రంగ నిపుణులు.

## ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా శ్రీ వర ప్రసాద్ ఎన్నిక



మన శిష్టకరణ సీనియర్ జర్నలిస్టు శ్రీ మండాకురిటి నాగ వర ప్రసాద్ గారు ఏపీ యూ డబ్ల్యూజే (ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగు జర్నలిస్ట్స్ ) శ్రీకాకుళం జిల్లా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా "లేఖ" అభినందనలు.

## శ్రీమతి కీర్తి పట్నాయక్ కు ఆర్ పిఎఫ్ సిబ్బంది సత్కారం

12-12-2021 న విజయవాడలోని రైల్వే స్టేషన్ లో ఆర్ పిఎఫ్ పోలీసు సిబ్బంది, శ్రీ గండ్రేటి తిరుపతి రావు నిర్వహణలో శాలువా మరియు పూల గుత్తితో సత్కరించినందుకు ప్రముఖ సామాజిక కార్యకర్త, ప్రముఖ శిష్టకరణం వ్యక్తి మరియు శ్రీ విజ్ఞాన జ్యోతి పారిష్కర్ చారిటబుల్ ట్రస్ట్, విశాఖపట్నం, ఛైర్ పర్సన్ శ్రీమతి కుప్పిలి కీర్తి పట్నాయక్ కు 'లేఖ' అభినందనలు. కరోనా మహమ్మారి సమయంలో ఆర్ పిఎఫ్ సిబ్బంది కుటుంబాలకు దాతృత్వ సేవను విస్తరించడంతో సిబ్బంది ఆమెకు ఈ గౌరవం ఇచ్చారు.





ఈనాడు

ఆదివారం డిసెంబరు 19, 2021

# నియంత్రణల నుంచి సరళీకరణ వైపు...

విదేశీ వాణిజ్యంలో గణనీయ మార్పు

సంస్కరణల ప్రభావం

ఎగుమతుల్లో పురోగతి

పోటీ వాతావరణం అవసరం

స్వాతంత్ర్య అమృత మహోత్సవం

## డైట్ ప్రిన్సిపాల్ డా. గణేశ్వర బాబ్జీ కు సత్కారం

9-12-2021 నాడు విశాఖపట్నంలోని ముడసరలోవ పార్కులో ఘనంగా జరిగిన కళాకారుల సంఘం పిక్నిక్ నందు మరియు విశాఖపట్నం ప్రెస్ క్లబ్ నందు 18-12-2021 జరిగిన సంఘమిత్ర స్టేట్ లెవెల్ అవార్డ్స్ కార్యక్రమంలో మిసెస్ ఏ వి యన్ డైట్ కాలేజి ప్రిన్సిపాల్ డా. రఘుపాత్రుని గణేశ్వరబాబ్జీ గారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా సమన్వయకర్త అధ్యక్షులు శ్రీ సన్ మూర్తి గారు పాల్గొన్నారు.



## సంపాదకీయం

# ధర్మో రక్షతి రక్షితః

శిష్టకరణ కుల ఆత్మీయ బంధువులందరికి లేఖ బృందం హార్దిక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ... ఈ రోజు "ధర్మం" ఎలా గెలుస్తుంది... అనే విషయం కొన్ని ఉదాహరణల తో పరిశీలిద్దాము.


ధర్మం దానంతట అదే గెలవదు!

అందరూ అంటుంటారు ధర్మమే గెలుస్తుంది అని...

ధర్మం దానంతట అదే గెలవదు...!

నువ్వు గెలిపించాలి, మనం కలిసి గెలిపించాలి...!

ఒక్కసారి నెత్తుటితో తడిసిన చరిత్ర పుస్తకాలలోకి తొంగి చూస్తే...



కృత యుగం లో...

తన భక్తుడైన ప్రహ్లాదున్ని కాపాడడానికి ధర్మ సంస్థాపనకు భక్తుడి కోసం భగవంతుడు ఉన్నాడు అని చెప్పడం కోసం, సత్యాన్ని స్థాపించడం కోసం, అణువు అణువు లో భగవంతుడు నృసింహ రూపంలో వ్యాపించి అహోబిల క్షేత్రంలో ఒక స్తంభం నుండీ వచ్చాడు. హిరణ్య కశ్యపుడిని సంహరించాడు.

ధర్మాన్ని, సత్యాన్ని స్థాపించడం కోసం భగవంతుడు ఎన్నో రూపాలు ధరించి, కష్టాలు పడుతూ ఉంటాడు.

**త్రేతాయుగంలో...**

రాముడి భార్యను రావణాసురుడు ఎత్తుకెళ్ళాడు,

సరేలే ధర్మమే గెలుస్తుంది కదా, తన సీత తిరిగి వస్తుంది అని... రాముడు చేతులు కట్టుకొని గుమ్మం వైపు చూస్తూ కూర్చోలేదు.

రావణాసురుడి మీద ధర్మయుద్ధం ప్రకటించాడు.

ఆ రాముడికి అఖండ వానరసైన్యం తోడై ధర్మం వైపుకు అడుగులు వేశారు. ఆ యుద్ధంలో రాముడికి సైతం గాయాలు అయ్యాయి. తన భుజాలను, తొడ భాగాల చర్మాన్ని బాణాలు చీల్చుకొని వెళ్ళాయి.

నరాలు తెగి రక్తం చిందుతున్నాసరే తట్టుకొని నిలబడ్డాడు, పోరాడాడు. యుద్ధంలో గెలిచాడు... ధర్మం గెలిచింది...!

**ద్వాపరయుగంలో...**

కురుక్షేత్రం యుద్ధంలో కృష్ణుడు తను దేవుడు కదా అని ఒక ప్రేక్షకుడిలా యుద్ధాన్ని చూడలేదు. ధర్మం చూసుకున్నాడు, పాండవుల పక్షాన నిలుచున్నాడు, అర్జునుడికి రథ సారథిగా మారాడు, గుర్రానికి గుగ్గిళ్లు పెట్టాడు, అబద్ధం ఆడాడు, చివరకు మోసం కూడా చేసాడు...! అవన్నీధర్మం కోసమే చేసాడు, ధర్మాన్ని గెలిపించడం కోసమే చేసాడు. అలా కురుక్షేత్ర యద్ధం ముగిసింది, ధర్మం గెలిచింది...!

**కలియుగం...**

ఇప్పుడు కూడా మనం ప్రతిరోజూ సమస్యలతో పోరాడుతునే వున్నాం...

ప్రతి ఒక్కరి మదిలో మంచికి-చెడుకి యుద్ధం జరుగుతునే వుంది...!

నువ్వు నమ్మితే అది నిజం మాత్రమే అవుతుంది...!

అదే నువ్వు నా, నీ, తన, మన భేదాలను పక్కన పెట్టి న్యాయం గురించి ఆలోచిస్తేనే ధర్మం అర్థం అవుతుంది.

అలా ఆలోచించి పోరాడిన రోజే ధర్మం గెలుస్తుంది!

తెగించి అలా ధర్మం వైపుకు నిలబడిన రోజు...

నీ వెనకాలా ప్రపంచమే నడుస్తుంది...!

ధర్మో రక్షతి రక్షితః

**సర్వ శిష్టకరణ జన సుఖినోభవంతు...**


హృదయ పూర్వక నమస్సుమాంజలి తో... మీ అందరి బంధువు...

*- జన్ను(మహంతి వెంకట చంద్రబాబు*

## ముఖాముఖీ

# నిబద్ధత కు కట్టుబడిన ఒక ఆణిముత్యం

*మన శిష్టకరణ సమాజము లో వజ్రాల కోసం వెతుకుతున్న "లేఖ" ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర రాజధాని రాయపూర్‌కు చేరుకొని, చివరకు తన కోరిక మేరకు కెరీర్‌లో ఉన్నత స్థాయికి చేరుకొని మరియు సమాజానికి తన సేవల ద్వారా ఆత్మ సంతృప్తితో స్థిరపడిన శ్రీ కొండవలస శ్రీనివాసరావు ను కనుగొనగలిగింది. ఆయనతో ముచ్చటించిన సంభాషణ.*



**దయచేసి మీ గురించి మాకు చెప్పండి**

స్కాలర్షిప్ తో బి.కామ్ చదివాను. ఉద్యోగం, పెళ్లి ఖరగపూర్ లోనే అయ్యింది. ముందుర పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పని చేసాను. కానీ రైల్వే ఉద్యోగము చేయాలని చాలా ఇష్టముగా ఉండేది. అందుకు చాలా పట్టుదల తో, కష్టపడి రైల్వే బుక్స్ చదివి మొత్తానికి రైల్వే సర్వీస్ కమిషన్ వ్రాసి రైల్వే ఉద్యోగం సాధించాను. సీనియర్ మెటీరియల్ మేనేజర్ గా 2004 డిసెంబరు బిలాసపూర్ లో పదవీ విరమణ చేసాను.

**మీ సామాజిక సేవలు గురించి చెప్పండి?**

పెన్షనర్ల సమస్యలు తీర్చడములో, అనారోగ్య వ్యక్తులకు సేవచేయడంలో, పేద విద్యార్థులకు ఫీజులు, బుక్స్, ట్యూషన్లు మంచి గైడెన్స్ ఇవ్వడం, చిన్నచిన్న దాన ధర్మాలు మరియు నీరు, విద్యుత్తు, డ్రైనేజీ సమస్యల పై పోరాటం మొదలగువన్నీ నా సేవా కార్యక్రమాలు. అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని తపిస్తాను. శిశు నికేతన్ ఎహెచ్.యెస్ స్కూల్ ప్రేసిడెంట్ గా సేవలు అందించాను.

**మీ శిష్టకరణ సేవలు గూర్చి తెలుపగలరు**

నాకు మన కరణాలు అంటే మహా ప్రీతి. రాయపూర్ శిష్టకరణ అసోసియేషన్ లో 15 సంవత్సరం లు సేవలు.1992-2002 ప్రెసిడెంట్ గా ఉన్నపుడు మీటింగ్స్,పిక్నిక్ లు,బీదల దహనాలు, కొంతమందికి ఉద్యోగాలు ఇప్పించాను.కరణాల డైరీ తయారు చేసి ఇంటి టికీ పంచిపెట్టను. అన్నిటికంటే ముఖ్యము గ 15-20 శిష్టకరణ జంటలు ను కలిపాను. నాకున్న సామాజిక, ప్రభుత్వ పరిచయాలతో వారికి ఉన్న అడ్డంకులను తొలిగించి, ఆర్ధికంగా కూడా సహాయం చేసి వారు స్థిరపడటానికి తోడ్పడ్డాను. ఈ రోజు వారు మంచి స్థాయిలో ఉండి జీవనం సాగిస్తున్నారు. ఇది నాకు ఏంటో సంతృప్తి ఇస్తుంది.

**మీ నాటక, సాహితీ సేవ గురించి చాల విన్నాం...దయచేసి చెప్పగలరు**

నేను వ్రాసిన "భగ్న నంది" నవలికకు మరియు హిందీ, తెలుగు కథనాలను రాష్ట్ర మంత్రులు, అధికారు చేతుల మీదుగా సత్కారాలు, చిల్లరకొట్టు చిట్టెమ్మ, లాబ్ వంటి డ్రామాలు, మహామంత్ర తిమ్మరసు బుర్ర కథలు, ఆగస్టు15, జనవరి 26 లకు వేదిక ప్రసంగాలు ఇచ్చేవాడిని. ఇవి కొన్ని మరువలేని గుర్తులు. ఈ రోజు కీ కలం స్నేహితులు, ఏఐపిసికె సాహిత్య వేదిక లో పాల్గొంటాను.

**మీ విజయానికి కారణాలు చెప్పగరు.**

నాకు చదవడం, రాయడం చాలా ఇష్టము. ట్యూషన్ లు చెప్పడం హాబీ. హార్డువర్కర్ నే, పంక్చువాలిటీ, పట్టుదల తో పని సాధించే తత్వము, అందరితే సరదాగా కలసిపోతాను. ఉన్నది ఉన్నట్లు మొఖం మీద కొట్టినట్లు చెప్పడం, మరియు ధర్మము తో అందరికి సహాయము చేయడము.

**మీ విజయానికి మీ వెనుక ఉన్నదెవరు?**

మేము పెద్ద మామయ్యగా పిలుచుకునే కీ.శే. రఘుమహంతి దానాలు పట్నాయక్, మా తల్లి గారు మరియు నా సహధర్మచారిణి కమలావతి నా వృద్ధి కారకులు.

**మన సమాజానికి మీ సందేశం**

శిష్టకరణాలు అందరూ ఐక్యత తో ఉండాలని నా సందేశం. ఐక్యతతో ఉంటే సమాజం లో మనము రాణించగలము.

**లేఖ గురించి మీ అభిప్రాయం**

ఈ —లేఖ ని శిష్టకరణ "లెజెండ్"అని కూడా పర్యాయముగా ప్రయోగించవచ్చు. ఈ ఆరుగురు 18 పర్వములాంటి శ్రేష్ఠులు ఈ రథసారధ్యము చేస్తున్నారు. ఇదే దీని అద్భుతము. రియల్, ఇంట్రెస్టింగ్, ఆకర్షణీయం మరియు క్లాసికల్ గా దిన దిన చక్రవర్ధి నిష్పత్తి తో మన ఈ శిష్టకరణ లేఖ వేగ గతి తో పయనిస్తుంది. ఎందరో చిత్రగుప్తులు, ఇంద్రధనస్సులు, అరుంధతి నక్షత్రాలు మనలో ఉన్నారు. అప్పుడప్పుడు మిణుకుమంటుంటారు. శిష్టకరణ లేఖ ఈ ప్రత్యేక వజ్రాలని మనకు అందజేస్తూ మరియు ఈ దిగ్విజయ యాత్ర సృష్టి ఉన్నంతవరకు ఘంటాపదంగా సాగించాలని అభిలషిస్తు...ఆశీర్వదిస్తూ.

*శ్రీనివాసరావు గారిని ఆదర్శముగా తీసుకుంటూ మన యువత ముందుకు సాగాలని కోరుకుంటూ, ఆయన అన్ని ప్రయత్నాలలో విజయం సాధించాలని లేఖ కోరుకుంటుంది.*

**ముఖాముఖీ -జన్ను(మహంతి వెంకట చంద్రబాబు.**

**క్రోడీకరణ -మంత్రి నర్సింహా రావు.**



*మంత్రి కుల్దీప్ జునేజ్, జి.ఎస్. పట్నాయక్ తదితరులతో*

# బహిరంగ వేదిక

## మేలు... మేలు... శిష్టకరణ జాతి మేలు...

మేలు_మేలు.
జాతులన్నింటి లోన ఏ జాతి మేలు?
మేధావులున్నట్టి శిష్ట కరణ జాతి మేలు.
గడపలన్నింటి లోన ఏ గడప మేలు?
మహలక్ష్మి నివసించు మా గడప మేలు.
అరుగులన్నింటి లోన ఏ అరుగు మేలు?
శిష్ట కరణ పండితులు కూర్చుండే మా అరుగు మేలు.
వీధులన్నింటి లోన ఏ వీధి మేలు?
శిష్ట మేధావులను వున్నట్టి మా వీధి మేలు.
ముగ్గులన్నింట్ లోన ఏ ముగ్గు మేలు?
కరణాల ఇంటి ముందు వుండే పిడికిలి ముగ్గు మేలు.
భాషలన్నింట ఏ భాష మేలు?
కరణాలు మాట్లాడు కొరేనో కోతా మేలు.
ఇన్ని మెలున్న మన భాష
నెల్లపుడు మరచి పోవక పోవడమే మేలైన మేలు.

చిన్నప్పుడు మా అమ్మ పాడిన పాట గుర్తొచ్చి వ్రాసాను.

ఇట్లు.

*- డబ్బిరు రమా సత్య దేవి.*
*దుర్గా పూర్, వెస్ట్ బెంగాల్*

## శిష్టకరణములు ధర్మపథాన

శిష్టకరణములు ధర్మ పథమున
సల్పిరి వైదిక విధులెల్లను
బ్రాహ్మణుల కొరత ఏర్పడే
నాటి కరణములే బ్రాహ్మలు
ఉత్తరాన మహానది, కళింగము
దక్షిణ గోదావరి రాజమండ్రి
విస్తరించిరి శిష్ట కరణాలు,
వారే నిండుగ రాజోద్యోగులు
ఒరిస్సాలో కొరాపుట్, పూరి,కటక్,
ఆంధ్ర శ్రీకాకుళం, విశాఖలు
కళింగ రాజధానుల, దంత పురం,
కళింగ పురం శ్రీకాకుళం నగరాలు
రాజోద్యగమే ఆనవాయితి,
శిష్ట కరణాల నిజాయితి,
సచ్ఛీలు రగుట కారణము
రాజుల నిత్య ఆదరణమే
నాడు వైదిక కర్మలు చేయగను
పురోహితుల లోటు ఏర్పడగను
ఆంధ్ర బ్రాహ్మణుల రప్పించిరి,
అగ్రహారం భూములిప్పించిరి,
వైదిక విద్యను విడిచిరి
కులవృత్తి అది కాదనిరి
మేధావులు శిష్టకరణాలు
విధి నిర్వహణమున ఘనులు

*- బెహరా ఉమామహేశ్వర రావు (ఉమాకవి)*

## మరో దృక్కోణం

శిష్టకరణం పెద్దలకు నమస్కారం.

కేంద్ర ప్రభుత్వం పై రిజర్వేషన్లు రద్దు చేయిమంటూ అనేకమంది ఒత్తిడి తీసుకు వస్తున్న సందర్భం లో అగ్రవర్ణాల లో ఉన్న పేదలకు మేలు కలిగే విధంగా ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ ను కల్పించిన ప్రభుత్వం ఓ బి సి ఇవ్వడంలో సానుకూలంగా లేదు ఉండదు కూడా అని చాల మంది విద్యావంతుల, మేధావుల అభిప్రాయం.

ఒకవేళ మన కులానికి ఓబీసీలో చేర్చాలంటే మనతో పాటు కేంద్ర జాబితాలో ఓబిసి కోసం ప్రయత్నిస్తున్న అన్నిటికీ సమాధానం చెప్పాలి. లేదు ఇవ్వాలనుకుంటే ఇస్తారేమో అది కేంద్రప్రభుత్వ ఇష్టం.

దాదాపు 3 సంవత్సరాల క్రితం విశాఖపట్నంలో లో జరిగిన ఓ బి సి సదస్సులో అప్పటి పెద్దలు ఇచ్చిన వాగ్దానాలు ఇంతవరకు నెరవేరిన దాఖలా లు లేవు. ఇది మనం ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన విషయం.

తెలంగాణ గవర్నమెంట్ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసింది కాబట్టి తెలంగాణ నుంచి మన వాళ్ళు వెళ్లారు. అలాంటి లేఖ లేదా NCBC నుంచి పిలుపు మన కుల పెద్దలకు అందిందని భావిస్తున్నాము.

కేంద్ర ప్రభుత్వం ఓ బి సి గురించి కులాలను గుర్తించే అధికారం రాష్ట్రాలకు కల్పించింది. అయితే, ప్రస్తుతం బీసీ కుల జనగణ చేయమని రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన సిఫార్సు కేంద్ర ప్రభుత్వం నిర్ద్వంద్వంగా ఖండించింది. అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు ఇది పూనుకొని చేయవలసిన పని.

ఇప్పటికైనా ఓబిసి వస్తాది అని గట్టి నమ్మకంతో ఎవరైనా నేటి తరానికి హామీ ఇవ్వగలిగే స్థితిలో మనం ఉన్నామా? ఎందుకంటే ఈరోజు NCBC కమిషన్ కు వినతి పత్రం ఇచ్చారు. రేపు నేను ఇస్తాను. ఒక నెల పోయిన తర్వాత మరొకరు ఇస్తారు.

మనం ఎక్కడ రిప్రజెంటేషన్ ఇచ్చినా, ఆ ప్రజా ప్రతినిధి లేదా అధికారి సానుకూలంగా స్పందిస్తూ ఉన్నాము.. ఇది ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అని అంటారు.

సాధ్యాసాధ్యాలు తెలుసుకోవాలి నిజంగా జరుగుతుంది అంటే అందరూ కలిసికట్టుగా ప్రయత్నిద్దాం. కనుక పెద్దలు ఎవరైనా ప్రతిసారి మనం వినతి పత్రం ఇచ్చినా, వారు సానుకూలంగా స్పందించినా, మనకు ఓ బి సి రిజర్వేషన్ రాకపోవడానికి కారణాలేంటో పరిశీలించాలి.

ఎందుకంటే వ్యాధిని గుర్తించి మందు వేయాలి కావున పెద్దలు అందరూ ఒక తాటి మీదకు వచ్చి ఓబిసి సాధించగలమా లేదా సాధ్యాసాధ్యాలను చర్చించుకుని ఖచ్చితంగా అవుతుంది అంటే కలిసికట్టుగా ప్రయత్నిద్దాం.

ఎందుకంటే మీరు పడ్డ శ్రమ, కష్టం వృధా కాకూడదు. మీరు మీ కోసం కాకుండా భావితరాల కోసం, కులం కోసం చేస్తున్న ఈ కృషి శిష్టకరణం జాతి లో పుట్టిన ప్రతి ఒక్కరూ గుర్తుంచుకుంటారు.

మిమ్మల్ని తలచుకొని గౌరవిస్తూ ఉంటారు.

*- మానవపురం సురేష్ కుమార్*
*శిష్టకరణం యువత*

## మార్గశిర మాసం ప్రాముఖ్యత

ఈ రోజు తో మార్గశిరం మాసం ముగియనున్నది..ఎన్నో విశేషాల కు నెలవు..ఒకసారి అవలోకనం చేసుకుందాము.

"మాసనా: మార్గశీర్షోహం' అని శ్రీకృష్ణభగవానుడు మార్గశీర్షం ప్రాశస్త్యంగురించి భగవద్గీతలో వివరించాడు. సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ' అంటూ "అన్ని మార్గాలను విడిచిపెట్టి, అత్యంత భక్తి ప్రపత్తులతో నన్ను శరణువేడు, తప్పక ఉద్ధరింవ బడతావు" అని అర్జునునకు శ్రీకృష్ణ భగవానుడు ఉపదేశించాడు.

మార్గశిర మాసం ఎన్నో పుణ్య దినాలకు నెలవు.

మార్గశిర శుద్ధ పాడ్యమి పోలి పాడ్యమి. కార్తీక మాస వ్రతమాచరించి, బొందితో పోలి స్వర్గానికి వెళ్లిన రోజు.

మార్గశిర శుద్ధ 'స్కంద షష్ఠి'. శివకుమారుడైన కుమారస్వామి ఈరోజున తారకాసురున్ని సంహరించాడని ఈ తిథి అతనికి ప్రియమైనదని శాస్త్రాలు తెలుపుతున్నాయి. తెలుగువారు దీన్ని 'సుబ్రహ్మణ్య షష్ఠి' అని అంటారు.

మార్గశిర శుద్ధ ఏకాదశి 'వైకుంఠ ఏకాదశి'. దీనినే 'మోక్షైకాదశి' అని అంటారు. ఆ రోజున విష్ణువు ఆలయాలలో ఉత్తరద్వారంనుంచి వెళ్లి దర్శనం చేసుకుంటే మోక్షం తథ్యమని భక్తుల విశ్వాసం. తిరుపతి, శ్రీరంగంవంటి వైష్ణవ క్షేత్రాల్లో ఆరోజు గొప్ప ఉత్సవం. వైకుంఠ ద్వారం సూర్యుని ఉత్తరాయణ ప్రవేశచిహ్నంగా భావిస్తారు.

మోక్షదా ఏకాదశి "గీతాజయంతి" సమస్త మానవాళికి ధర్మ నిధి, భారతీయ ఆధ్యాత్మిక జగత్తులో శిఖరాయమానం అయిన భగవద్గీతను కృష్ణ భగవానుడు ప్రబోధించిన రోజు. మార్గశిర బహుళ ఏకాదశిని విమలైకాదశి, సఫలైకాదశి అనికూడా పిలుస్తారు.

త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల సమైక్యస్థితి దత్తాత్రేయుడు. ఈ దత్తాత్రేయ జయంతిని మార్గశిరంలోనే శుక్లపూర్ణిమనాడు జరుపుకొంటారు.

మార్గశిర శుక్ల త్రయోదశినాడు హనుమద్వ్రతం, మత్స్యద్వాదశి, ప్రదోష వ్రతం ఆచరించడం పరిపాటి.

ఈ మాసంలోనే అనంత తృతీయ, నాగపంచమి, సుబ్రమణ్యషష్టి, పరశురామ జయంతి, సంకటహర చతుర్థి, ఫలసప్తమి, కాలభైరవాష్టమి, రూపనవమి, సఫలా ఏకాదశి, కృష్ణ(మల్ల)ద్వాదశి, యమదర్శన త్రయోదశి, ప్రదోష వ్రతం. శ్రీ మహావిష్ణువు సూర్యుని రూపంలో ధనస్సు రాశిలో ప్రవేశించే పుణ్యవేళ ఈ మాసంలోనే. ఈ ధనుస్సంక్రాంతినే "ధనుర్మాసం"అనిఅంటాము తిరుప్పావై పారాయణము ప్రారంభమయ్యే పుణ్యవేళ.

స్త్రీలు మార్గశిర గురువారాలు నోములు నోచి ధాన్య రాశులు ద్వారా లక్ష్మీ దేవిని పూజించే మాసం.

ఇలాంటి ఎన్నో విశిష్టతలతో కూడిన మాసం కావున శ్రీమన్నారాయణున్ని తరించి జన్మసార్థకం చేసుకునేందుకు, భక్తిభావనును పెంపొందించుకొనుటకు దాన ధర్మాలను ఆచరింస్తూ పుణ్యఫలంను దక్కించుకొనేందుకు ఈ మార్గశిరం సమస్త మానవాళికి ఎంతగానో ఉపయోగకారినిగా నిలుస్తుంది.

లోకా సమస్తా సుఖినో భవంతు.

మీ బంధువు

*- అనంత ప్రసాద్ డొం | కాడ.*

# ఆలంబన క్షేత్రం

## శిష్టకరణ హెల్పింగ్ హాండ్స్ – ఈవెంట్ నెం. 8

విజయనగరం జిల్లా బీసీ కాలనీ లో నివాసముంటున్న శ్రీమతి రేగిడి లక్ష్మి గారి భర్త రేగిడి గౌరీ ప్రసాద్ గారు 2005 లో స్వర్గస్తులవ్వడం బాధాకరం... అప్పటినుండి ఆమె కూలి పనులు చేసుకుంటూ కొడుకు ను పెంచి పోషించడం అభినందనీయం... కానీ విధి రాత అనుకూలించక ఆమె కొడుకు (18 సం.) కూడా గత అక్టోబర్ లో స్వర్గస్థులయ్యారు.

ఈ విషయమై శిష్టకరణ హెల్పింగ్ హాండ్స్ ఈవెంట్ నెంబర్ 7 కి విచ్చేసిన బంధు మిత్రులందిరి దగ్గరికి ఆమె వచ్చి ఆదుకోమని చేతులు జోడించి విజ్ఞప్తి చేయగా, సహాయ నిధి ఆమెకు క్యాష్ రూపంలో ఇవ్వడమో లేదా ఆమె తో ఏదైనా స్వయంగా వ్యాపారం పెట్టించడమో కలెక్ట్ అయిన అమౌంట్ బట్టి నిర్ణయించాలని శ్రీ ఉమా మహేశ్వర రావు పక్కి గ్రూప్ సభ్యులకు సూచించారు. తమ వంతు గా ఉమా మహేశ్వర రావు పక్కి 500/-, శ్రీమతి పట్నాయకుని సంజుక్త పట్నాయక్ గారు - 500/- ఇస్తున్నాము అని ప్రకటించారు.

ఎవ్వరయినా సహాయం చేద్దామనుకున్నవారు ఉమా మహేశ్వరరావు పక్కి ఫోన్ పే ఆర్ గూగుల్ పే 9392234863 నంబర్ కు పంపించాలని కోరారు.




## మానసిక, దివ్యాంగ పిల్లలకు దుస్తులు పంపిణీ

బెహరా మనోవికాస కేంద్రంలో సీనియర్ ఫిజియోథెరపిస్ట్ శ్రీనివాస్ పట్నాయక్ సౌజన్యంతో శనివారం మానసిక, శారీరక దివ్యాంగ పిల్లలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ పట్నాయక్ మాట్లాడుతూ... దివ్యాంగుల పిల్లల అభివృద్ధికి ప్రభుత్వ పథకాలతో పాటు వ్యక్తులు, స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.



## శ్రీ కె.ఎన్.ఆర్. పట్నాయక్ కు దాతల వితరణ

ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురైన ప్రయివేటు స్కూల్ ఉపాద్యాయులు శ్రీ  కుప్పిలి నరేంద్ర రావు పట్నాయక్ కు రూ.30000/- లను వితరణ చేయడం ద్వారా దాతలు మానవతను చాటారు. గతనెల లో బాధితుడు తన నిస్సహాయతను శ్రీకాకుళం శిష్టకరణ సంఘం వా॰ట్సప్ గ్రూపు ద్వారా వ్యక్తపరుస్తూ ఆర్థిక సహాయాన్ని అర్థించారు. ఈమేరకు పలువురు దాతలు స్పందించారు. దాదాపు 16 మంది నేరుగా శ్రీ నరేంద్ర బ్యాంకు ఖాతా కు రూ.22,000 ను జమ చేశారు. అదేవిధంగా స్థానిక బ్యాంకర్స్ కాలనీ  శివబాలాజీ దేవాలయ అభివృద్ధి, శిష్టకరణ సంఘం ప్రతినిధశ్రీ నందిగాం కైలాస రావు గారు కూడా మరో ఎనిమిది వేల రూపాయలు సేకరించారు. పై మొత్తాన్ని స్థానిక ఫాజుల్ బేగ్ పేట లో నివసిస్తున్న నరేంద్ర దంపతులు కు వారి ఇంటివద్ద అందించారు.  ఆర్థిక సాయం అందిస్తూ, సహకరించిన ప్రతిఒక్కరికీ నరేంద్ర దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిష్టకరణ పట్టణ సంఘం ఉపాధ్యక్షులశ్రీ  పెదపెంకి శ్రీరామ్ కుమార్, రిటైర్డ్ డి.ఎఫ్.ఓ. శ్రీ బలివాడ దనుంజయ రావు పాల్గొన్నారు.



## నిరాశ్రయులు కు దుప్పట్ల పంపిణీ

శ్రీ పోలుమహంతి జగన్మోహన్ రావు, ఛైర్మెన్ రెడ్ క్రాస్ సొసైటీ అఫ్ ఇండియా, శ్రీకాకుళం లో నిరాశ్రయులు కు 7/12/2021 నాడు రెడ్ క్రాస్ స్కోయిటీ అఫ్ ఇండియా తరపున దుప్పట్ల పంపిణీ చేశారు. వారికి "లేఖ" అభినందనలు.



## రక్తదాన  శిబిరం లో పాల్గొన్న శ్రీ సత్యారావు

వైజాగ్ గాజువాక, కణితి రోడ్, లయన్స్ క్లబ్ కమ్యూనిటీన్ హాల్ లో లయన్స్ బ్లడ్ బ్యాంకు, అమరావతినగర్ అసోసియేషన్ సంయుక్త గా  ఏర్పాటు చేసిన స్వచ్ఛంధ రక్తదాన శిబిరం లో శ్రీ బలివాడ సత్యారావు రక్తదానం చేశారు.

తరువాత 50 పైగా సభ్యులున్న "ఆంధ్రప్రదేశ్ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ" వారు ఏర్పాటు చేసిన సమావేశం లో వేదిక పై మాట్లాడారు.





# ఆలంబన క్షేత్రం

## ప్రధానమంత్రి జనధన యోజన


ఆనందపురం, భీమిలి, తగరపువలస, మధురవాడ, మండలంలో, మన శిష్ట కరణ కులంలో మధ్యతరగతి కుటుంబాల కి, ముఖ్యంగా మహిళలకు, ప్రధానమంత్రి జన్ ధన్ యోజన, బ్యాంక్ ఎకౌంట్ లేనివారికి, జీరో బ్యాలెన్స్, తో, ప్రారంభిస్తారు, మన దగ్గర్లో ఉన్న, బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంకు ద్వారా, ప్రతిరోజు ప్రారంభించ పడుతున్నాయి.

మిగతా వివరాల కొరకు: శ్రీ పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్, బిజేపి జిల్లా కిసాన్ మోర్చా, ప్రధాన కార్యదర్శి, వెల్లంకి, ఆనందపురం మండలం, సెల్: 9440747181




## ఖరగపూర్ లో రక్తదాన శిబిరం

శ్రీ మంత్రి గంగాధర్ గారి నేతృత్వంలో ఖరగ్‌పూర్‌లో 20వ స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ఎస్.ఇ. రైల్వే వర్క్‌షాప్ ఉద్యోగులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ శ్రీ బాబుల్ బర్మన్ గారు గౌరవ అతిథిగా, చీఫ్ వర్క్స్ మేనేజర్ శ్రీ బికె రాత్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇలాంటి సేవా కార్యక్రమం నిర్వహించిన శ్రీ మంత్రి గంగాధర్ గారిని శిష్టకరణ లేఖ అభినందిస్తోంది.






## శిష్టకరణ విద్యార్థులకు స్కాలర్షిప్ సహాయం







- శిష్టకరణం విద్యార్థుల సమగ్రత, సంకల్పం మరియు నైతిక ధైర్యంతో కూడిన ఉద్దేశ్య, ఉద్వేగభరిత జీవిత గమనానికి స్ఫూర్తినివ్వడానికి ఉద్దేశించబడింది.
- ప్రతి విద్యా సంవత్సరం చివరిలో నేరుగా విద్యార్థులకు ఒక సారి అందజేయబడతాయి.
- విద్యా సంవత్సరం చివరిలో ఎంపిక ప్రక్రియ జరుగుతుంది.
- ఇది శిష్టకరణం విద్యార్థులకే (ఇంటర్ మరియు పదవ తరగతి)
- బోర్డు పరీక్షలు మరియు ఇతర పోటీ పరీక్షలలో విద్యార్థులు ప్రదర్శనల ఆధారంగా ఇవ్వబడతాయి.

సంప్రదించండి :
**Ge.kravi@gmail.com**
**లేదా 9652233372.**

**దయచేసి దీని గురుంచి అందరకి చెప్పి, యోగ్యమైన శిష్టకరణం విద్యార్థులను గుర్తించుదాం.**

## 100 రోజులు ఉచితముగా, కొరియర్ ద్వారా మందులు

SOLEN
PHARMACEUTICALS
Enriching lives......

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- పైన పేర్కొన్నవి WHO-GMP సర్టిఫైడ్ మందులు.
- మీ డాక్టర్ ని సంప్రదించి, వారి ఆమోదాన్ని తీసుకోండి.
- ఈ ఆఫర్ శిష్టకరణ కుటుంబాలకు.
- మీ వివరాలు గోప్యం గా ఉంచ బడతాయి .

సంప్రదించండి : 8074800939

# సౌభ్రాతృత్వ పుట —తెలంగాణ

## దశాబ్ది సావనీర్ ఆవిష్కరణ విజయోత్సవ సభ

తెలంగాణ రాష్ట్ర శిష్టకరణ సంక్షేమ సంఘం ఆవిర్భవించి పదేళ్లు పూర్తయిన సందర్భంగా దశాబ్ది వేడుకలను పురస్కరించుకుని ప్రతిష్టాత్మకంగా రూపొందించిన దశాబ్ది సావనీర్ ఆవిష్కరణ కార్యక్రమం దిగ్విజయంగా జరిగినందుకు గాను 6/12/2021 విజయోత్సవ వేడుకలను శ్రీ మోటూరి నారాయణరావు స్వగృహం నందు ఘనంగా నిర్వహించటం జరిగింది. ఆహ్వానాన్ని మన్నించి ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు శ్రీ డీవీ కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి శ్రీ బర్లి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీ ఎస్ వీ రావు, కోశాధికారి శ్రీ ఉరిటి పార్వతీశ్వరరావు గారికి, శ్రీ తిరుపతి రావు , శ్రీ కొట్టక్కి వెంకటేశ్వరరావు , శ్రీ మురళీ శర్మ , శ్రీ చందు ప్రసాద్ , శ్రీ ప్రకాశరావు , శ్రీ ప్రతాప్ రాజ్, శ్రీ సంతోష్ మరియు కార్యవర్గ సభ్యులు కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ చేసిన శ్రీ మోటూరి నారాయణరావు.



## భద్రాచలం లో శిష్టకరణ వనసమారాధన

భద్రాచలం పట్టణము లోని డాక్టర్. పాల్ రాజ్ ఇంజినీరింగ్ కాలేజ్ కి ఎదురుగా ఉన్న రాజుతోట లో శ్రీ జన్నుమహంతి రమేష్ అధ్యక్షత లో, శ్రీ విష్ణుమహంతి మోహన్ ఆధ్వర్యంలో వన సమారాధన 19/12/21 నాడు జరిగింది. భద్రాచలం శిష్టకరణ సంఘం ద్వార చేపట్టిన, చేపట్టబోయే పలు సేవకార్యక్రమాలు, మధ్యతరగతి కి, పేదవారి ఉన్నతి కి చర్చించారు.

ఈ కార్యక్రమము లో యువత అధ్యక్షుడు శ్రీ మానపురం సురేష్ ఉపాధ్యక్షులు శ్రీ వీణమ్ వీరబాబు ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేష్ బెహరా పాల్గొన్నారు.







## ఎన్.సి.బి.సి సభ్యులు ను కలిసిన "స్వా" సభ్యులు

జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి గారిని ఆయన నివాసంలో శిష్టకరణ జాతీయ ఓబీసీ సాధన కమిటీ కన్వీనర్, తెలంగాణ రాష్ట్ర శిష్టకరణ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ డీ వీ కృష్ణారావు మర్యాద పూర్వకంగా కలిసి ఓబీసీ సాధన అంశంపై చర్చించారు . ఈ సందర్భంగా శిష్ట కరణ సంక్షేమ సంఘం హైదరాబాద్ ఆవిర్భవించి పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రూపొందిన దశాబ్ది సావనీరును తల్లోజు ఆచారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. డిసెంబర్ 14, 15 వ తేదిలలో ఢిల్లీలో జరిగే ఓబీసీ హియరింగ్ కు తెలంగాణ రాష్ట్ర శిష్ట కరణ సంక్షేమ సంఘం తరపున తమవంతు వాణిని వినిపించేందుకు హజరుకావాలని తల్లోజు ఆచారి సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శిష్ట కరణ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ బర్లి విజయ్ కుమార్, కోశాధికారి శ్రీ ఉరిటి పార్వతీశ్వర రావు, అడిషనల్ ప్రధాన కార్యదర్శి శ్రీ మోటూరి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## టి.ఎస్.బి.సి.కమిషన్ ను కలిసిన "స్వా" సభ్యులు

తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు గారిని, బీసీ కమిషన్ సభ్యులు శ్రీ ఉపేందర్, శుభప్రధ్ నూరి, కిశోర్ గౌడ్ లను శిష్ట కరణ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ డీవీ కృష్ణారావు గారి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్రం లోని శిష్ట కరణ సామాజిక వర్గాన్ని ఓబీసి జాబితాలో చేర్చటంతో పాటు అణగారిన శిష్ట కరణ సామాజిక వర్గాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బీసీ కమిషన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శిష్ట కరణ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ బర్లి విజయ్ కుమార్, కోశాధికారి శ్రీ ఉరిటి పార్వతీశ్వర రావు, అడిషనల్ ప్రధాన కార్యదర్శి మశ్రీ మోటూరి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.










# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## శిష్టకరణాలకు ఈడబ్ల్యుఎస్ సర్టిఫికేట్ లు

### విజయనగరం కలెక్టర్ స్పందన, ఆర్.డి.ఒ. ఉత్తర్వులు

రాష్ట్ర శిష్ట కరణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్ పర్సన్ శ్రీమతి కంఠిమహంతి అనూష పట్నాయక్ గారు విజయనగరం జిల్లా కలెక్టర్ గౌరవనీయులైన శ్రీమతి సూర్యకుమారి ని కలిసి, మన శిష్ట కరణ కుల స్థితి గతుల గురించి మాట్లాడి, మన కులానికి చెందిన వారికి వారి ఆర్థిక స్థితి ని బట్టి వారికి E.W.S. సర్టిఫికెట్లు విధిగా జారీ చేయ వలసినదిగా కోరారు.



దీనికి స్పందిస్తూ జిల్లా కలెక్టరు గారి ఆదేశాల మేరకు గౌరవ ఆర్.డి.ఒ. (విజయనగరం) వారు అందరు తహసీల్దార్ లకు ఉత్తర్వులు విడుదల చేసారు.

### విశాఖ కలెక్టర్ కు వినతి పత్రం

విశాఖపట్నం జిల్లా కలెక్టర్ డాక్టర్. ఏ. మల్లికార్జున గారిని, ఏపీ శిష్టకరణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్పర్సన్ శ్రీమతి కంఠిమహంతి అనూష పట్నాయక్ గారు, ఏపీ శిష్టకరణ సంఘ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎస్ ఎన్ కె మహంతి గారు, ప్రధాన కార్యదర్శి ఆరికతోట చంద్రమౌళి గారు, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ జయతి ఉమామహేశ్వర రావు గారు తదితరులు కలవడం జరిగింది. శిష్ట కరణ కుల ఆర్థిక స్థితిగతులను వివరించి శిష్టకరణ కులానికి చెందిన అర్హులైన వారికి ఈ డబ్ల్యూఎస్ సర్టిఫికెట్స్ మంజూరు చేయడం లో కొంతమంది తహసీల్దార్ లు అభ్యంతరం పెడుతున్న విషయం గౌరవ కలెక్టర్ వారి దృష్టికి తీసుకువెళ్లి అందరు తహసీల్దార్ లకు ఆదేశాలు ఇవ్వడం ద్వారా శిష్టకరణ కుల సభ్యులకు న్యాయం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీమతి ఊటవల్లి రాధ గారు సంఘ ప్రతినిధులు సర్వ శ్రీ శశిధర్ ఊటువల్లి గోవింద్, పి. నారాయణ, డి హరనాథ్ , ఎం. బాలకృష్ణ, బాలాజీ విట్టల్ , టి. ప్రసాదరావు, ఎస్. మోహన్ రావు, కల్లేపల్లి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.



### శిష్టకరణం మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి పట్టణంలో గల కళభారతి ఆడిటోరియంలో బొబ్బిలి శిష్టకరణం సంఘం అధ్యక్షులు లు వంతరాం శ్రీరామ్ మూర్తి అధ్యక్షతన నిర్వహించిన బొబ్బిలి శిష్టకరణ ఆత్మీయ పలకరింపు మహోత్సవంలో గౌరవ స్థానిక శాసనసభ్యులు శంబంగి వెంకట చిన అప్పలనాయుడు గారు ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణం సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీమతి కంఠి మహంతి అనుషా పట్నాయక్ మొట్టమొదటిసారిగా బొబ్బిలి ప్రాంతానికి విచ్చేసిన సందర్భంగా ఆమెను ఎమ్మెల్యే శంబంగి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు సుపరిపాలన ఉద్దేశించి రచించిన జననేత అనే పుస్తకాన్ని ఎమ్మెల్యే శంబంగి చేతులు మీదుగా ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు, మండల పరిషత్ అధ్యక్షులు శ్రీమతి శంబంగి లక్ష్మీ,వేణుగోపాలనాయుడు, శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టర్లు,వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### అమరవీరులు బిపిన్ రావత్, సాయితేజ లకు కొవ్వొత్తి నివాళి

త్రివిధ ధళాధిపతి జనరల్ బిపిన్ రావత్, చిత్తూరు జిల్లా వాసి సాయి తేజ మరియు 12 మంది జవానుల అకాల మరణానికి శ్రద్ధాంజలి ఘటించిన శ్రీ అవిలాల శ్రీధర్. శ్రీ శ్రీధర్ మాట్లాడుతూ దేశం ఒక గొప్ప సైనికుని మరియు నాయకుడిని కోల్పోయిందని భరతమాత ముద్దుబిడ్డ ఆ భరత మాత ఒడిలో కే చేరారని వారి జీవితమంతా దేశ సేవకే అంకితం చేసి అమరులైనారని కొనియాడారు.





### పారిశ్రామిక ప్రాంత శిష్టకరణ సేవా సంఘ సమావేశం

పారిశ్రామిక ప్రాంత శిష్టకరణ సేవా సంఘ సమావేశం మల్కాపురంలో జరిగింది. శిష్టకరణాల్లోని పేదలకు సాయం పడడంతో పాటు సంఘ అభివృద్ధికి సహకారం అందిస్తామని ఆ సంఘ ప్రతినిధులు గౌరీశంకరరావు, ఎన్.గజపతిరావు, ఎన్.నాగేశ్వరరావు అన్నారు. శిష్టకరణాల్లోని పేదపిల్లల చదువుతో పాటు వివిధ రంగాల్లో రాణిస్తున్న వారిని ప్రోత్సహిస్తామన్నారు. శిష్టకరణ కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కె.అనూష పట్నాయక్, శ్రీ ఎస్.ఎన్.కె.మహంతి, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



### రెండున్నర ఏళ్ల పాలన వేడుకలు

రెండున్నర సంవత్సరాల ప్రజా సంక్షేమ పాలన పూర్తిచేసుకున్న సందర్భంగా గౌరవనీయులు ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి శుభాకాంక్షలు తెలుపుతూ, శిష్టకరణం వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ శ్రీమతి అనూష గారు మరియు శిష్టకరణం కార్పొరేషన్ డైరెక్టర్లు, బీసీ కమిషన్ శ్రీ పక్కి దివాకర్ గారు అలాగే 32 వ వార్డు కార్పొరేటర్ అయినటువంటి నాగరాజు గారు, 28 వార్డ్ కార్పొరేటర్ దుర్గారావు గారు, రాష్ట్ర సంఘం అధ్యక్షులు శ్రీ మహంతి గారు వివిధ సంఘాల కుల సభ్యులు అలాగే రాష్ట్రం అంతటా వున్న శిష్టకరణం ముఖ్య నాయకులు వైయస్సార్ సిపి పార్టీ శ్రేణులు అందరూ కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా విజయోత్సవాలు చేసుకుని విశాఖపట్నం రామ్ నగర్ లో చైర్పర్సన్ ఇంటి వద్ద కేక్ కటింగ్ చేసి మీడియా సమావేశంలో పాల్గొనడం జరిగింది.



# సౌభ్రాతృత్వ పుట —ఆంధ్ర ప్రదేశ్



## మాధవధారలో కంచరపాలెం సంఘం వన సమారాధన

26-12-2021 ఆదివారం నాడు విశాఖ శిష్టకరణ సేవా సంఘం— కంచరపాలెం వారి ఆధ్వర్యంలో మాధవధారలో జరిగిన శిష్టకరణాల ఆత్మీయ కలయిక ఆద్యంతమూ ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరిగింది. ఉదయం 9గం. కు పూజతో ప్రారంభమయి, అతిథుల పరిచయాలతర్వాత, స్వాతి వాసంతి కల్చరల్ అకాడెమి వారి 2022 సం కాలెండరు ఆవిష్కరించబడినది. తదుపరి ప్రతి ఒక్కరికీ ఒక్కో కేలండరును ఉచితంగా అందజేశారు. హాజరయిన బంధువుల రిజిస్ట్రేషన్ తరవాత అందరికి టీ, బ్రేక్ ఫాస్టు ఏర్పాటుచేశారు. ఉచిత వైద్య శిబిరం కూడా డా. సురేష్ మరియు డా. అరవింద్ గార్లతో నిర్వహించబడి అరవై మందికి పైగా సాధారణ ఆరోగ్యం బిపి చెక్ చేయడం జరిగినది. వారికి మందులను రాసివ్వడం జరిగినది.

తరవాత కీ.శే ఏ వి జగన్నాధరావుగారి అల్లుడు డా. ఆమిటి అన్వేష్ గారిని నియోనాటాలజీలో గోల్డుమెడల్ పొందినందుకు కార్యవర్గసభ్యులు ఘనంగా సన్మానంచేశారు. ఈ సన్మానాన్ని వారితోపాటు వారి సతీమణి డా. స్వాతివాసంతిగారు, ఏవిజేగారి సతీమణి శ్రీమతి లీలావతి గారు అందుకున్నారు. వేదపండితులచే ఆశీర్వచనాలు అందుకున్నారు. డా. స్వాతివాసంతి గారి చేతుల మీదుగా వధూవరుల వివరాలతో కూడిన వివాహ పరిచయ వేదిక పుస్తకాన్ని ఆవిష్కరించారు.

ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావుగారు, శ్రీ సింహగిరి పట్నాయక్ గారు హాజరయి వీరికి దీవెనలందజేశారు. శిష్టకరణ ఓబిసి విషయంగా ఢిల్లీ పర్యటన వివరాలు విపులంగా తెలియజేశారు.

తదుపరి మధ్యాహ్న భోజనాలనంతరం వివాహ పరిచయ వేదిక పుస్తకాలు అందరికి ఉచితంగా అందజేయబడ్డాయి. హౌసీ ఆటలు, మ్యూజికల్ ఛైర్స్ తదితర ఆటలు కొనసాగాయి. కొండపైనున్న శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయాన్ని భక్తులు దర్శించుకున్నారు.

విశాఖ శిష్టకరణ సేవా సంఘం - కంచరపాలెం శ్రీ బలివాడ హరిబాబు వారి టీమ్ నిర్వహణలో జరిగిన ఈ సమావేశానికి కార్యవర్గ సభ్యులతో పాటు హాజరయిన ఇతర ముఖ్యులు శ్రీ పివిటి రమణారావు, శ్రీ బి ఆర్ యమ్ పాత్రో, శ్రీ సదాశివుని బాబూరావు, శ్రీ సదాశివుని లక్ష్మణరావు, శ్రీ దుగ్గివలస దివాకర్, డా. సునీల్, శ్రీ బలివాడ సత్యా రావు, శ్రీ కూర్మారావు, శ్రీ ఫణీంద్ర, శ్రీ వెంకటేష్, శ్రీమతి కూరాడ పావని, శ్రీమతి కీర్తి పట్నాయక్, శ్రీ యన్ యస్ వి ప్రసాదరావు, శ్రీ జి జి ప్రభాకరదాసు, శ్రీ సూర్యకుమార్ సేన్, శ్రీ సాలూరు మోహనరావు తదితరులు హాజరయినారు. వీరందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎంతో ఘనంగా జరిగిన ఈ శిష్టకరణ ఆత్మీయ కలయిక సభకు ఊహించినదానికంటే ఎక్కువగా 400 మందికి పైగా శిష్టకరణ బంధువులు హాజరవడం సంతోషదాయకం. విశాఖ శిష్టకరణ సేవా సంఘం - కంచరపాలెం కార్యవర్గానికి అభినందనలు తెలియజేద్దాం.





## ఎలమంచిలి శిష్టకరణ వన సమారాధన

ఎలమంచిలి పట్టణానికి సమీపంలో ఆదివారం డిసెంబరు 12న శిష్టకరణాల వన సమారాధన నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో శిష్టకరణ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ శ్రీమతి కంటి మహంతి అనూష పట్నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని, శిష్టకరణాలను ఓబీసీ జాబితాలో చేర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు, సామాజిక వర్గం లోని అందరికీ బాసటగా నిలవనున్నట్టు చెప్పారు. కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ కస్పా రవికుమార్ మాట్లాడుతూ శిష్టకరణాలంతా సమష్టిగా ముందుకు సాగాలన్నారు.



సంఘం స్థానిక అధ్యక్షులు శ్రీ డి. రమేష్, ఉపాధ్యక్షులు శ్రీ నాగుమంత్రి మోహన్, కార్యదర్శి శ్రీ డి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## కంచరపాలెం సంఘ ఆత్మీయ సమ్మేళనం

12/12/21 నాడు విశాఖ శిష్ఠకరణ సేవా సంఘం కంచరపాలెం కార్యవర్గ సభ్యులు సమావేశం ప్రధాన కార్యదర్శి శ్రీ బలివాడ హరిబాబు గారి ఇంట్లో జరిగింది.

సమావేశం లో శిష్ఠకరణ బంధు ఆత్మీయ కలయిక సమ్మేళనం, వివాహ పరిచయ వేదిక (పుస్తక ఆవిష్కరణ) నిర్వహించుటకు సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం జరిగింది. త్వరలో సమావేశ ప్రదేశం, తేదీ ఖారారు చేస్తారు.

ఈ ఆత్మీయ సమ్మేళనంలొ వివాహ వేదిక కూడా బంధువులు వినియోగించు కోవాలని విన్నవించుకున్నారు.

మరియు సేవలొ భాగంగా ఒక పేద మహిళ శ్రీమతి బగ్గాం రాజేశ్వరి శ్రీకాకుళం నుంచి వచ్చి కలవగా, ఒక ఆశ్రయం ఏర్పాటు చేసి సభ్యులు తోచిన ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లొకార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## అనకాపల్లి శిష్టకరణ వన సమారాధన

అనకాపల్లి శాఖ అధ్యక్షులు శ్రీ బుజ్జిగారు, కార్యదర్శి శ్రీ జక్కువ గోపీనాథ్ గారు, ఎల్ ఐసి ఉమా గారు, గౌరవ అధ్యక్షులు మానపురం భాస్కర్ రావు గారు మరియు ఇతర గౌరవనీయులైన ప్రముఖుల నాయకత్వంలో అనకాపల్లి శిష్టకరణం అసోసియేషన్ వారు, అనకాపల్లి మరియు చుట్టుపక్క ప్రాంతాల నుండి శిష్టకరణం కుటుంబాల భారీ సమావేశాన్ని నిర్వహించింది.

ఎ.పి. రాష్ట్ర శిష్టకరణం వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ శ్రీ కంఠి మహంతి అనుషా శశిధర్ పట్నాయక్ గారూ, ఎపి రాష్ట్ర శిష్టకరణం అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఎస్.ఎన్.కె.మహంతి గారు, ఉపాధ్యక్షులు శ్రీ జె.ఉమా మహేశ్వర్ రావు గారు, విశాఖపట్నం జిల్లా కార్యదర్శి



శ్రీ మంత్రి నరసింహ మూర్తి గారు, కోశాధికారి శ్రీ డి హర్నాథ్ రావు గారు, ఎండాడ శాఖ కార్యదర్శి శ్రీ కల్లేపల్లి శంకరరావు గారు, శిష్టకరణం యువత అధ్యక్షులు శ్రీ మానపురం సురేష్ గారు, ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## శ్రీ పొట్టి శ్రీ రాములు కు నివాళి

ఆంధ్ర రాష్ట్ర అవతరణ కు ముఖ్య కారకులైన శ్రీ పొట్టి శ్రీరాములు గారి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం ఆర్యవైశ్య సంఘం వారు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ అవిలాల శ్రీధర్.



# సౌభ్రాతృత్వ పుట — ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ

## "బాస్కెట్ అఫ్ టేల్జ్" తో బాలవేదిక సయోధ్య

ఎఐపిఎస్ కెఎ బాల వేదిక మరియు బాస్కెట్ అఫ్ టేల్జ్ సహకారం తో చిల్డ్రన్స్ డే ఈవెంట్ ముఖ్యాంశాలు

బాస్కెట్ ఆఫ్ టేల్జ్ అనేది యుఎస్ఎ కేంద్రంగా పనిచేస్తున్న ఆన్ లైన్ ఉపక్రమణము. భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వమైన కథాకథనాలను సంరక్షించడం మరియు పూర్వ స్థితి పొందించడం వారి దార్శనికత.

ఒకప్పుడు, మనమందరం కథలు వింటూ పెరిగాము. కొన్నిసార్లు శక్తివంతంగా, కొన్నిసార్లు నైతిక ఆధారంగా మరియు కొన్నిసార్లు ఉల్లాసంగా!

ఒకప్పుడు పిల్లలుగా మనం అనుభవించిన బామ్మ కథల అనుభవాన్ని తిరిగి సృష్టించడానికి బాస్కెట్ ఆఫ్ టేల్జ్ రూపొందించబడినది.

ఒక అడుగు ముందుకు వేస్తూ బాలవేదిక బాస్కెట్ ఆఫ్ టేల్జ్ తో సహకరించి, ఈ వేదికపై నిమగ్నం కావడానికి మరియు ఇంటరాక్ట్ కావడానికి కొన్ని ప్రత్యేక మార్గాలను సృష్టించింది.

ఈ మా సహకార ప్రయత్నాలతో ~ ది బీటింగ్ హార్ట్ ఆఫ్ యంగ్ స్టోరీ టెల్లర్స్ ప్రారంభం చేయబడింది, ఇది ఎఐపిఎస్ కెఎ బాలవేదిక పిల్లలను కథకులుగా మారడానికి, బాస్కెట్ ఆఫ్ టేల్జ్ యూట్యూబ్ ఛానెల్ మరియు సోషల్ మీడియా హ్యాండిల్స్ లో ప్రదర్శించబడటానికి అద్భుతమైన అవకాశాన్ని అందించింది.

భారతదేశం మరియు యు.ఎస్.ఏ నుండి మొత్తం 9 మంది పాల్గొన్నారు. 5 - 15 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలు పాల్గొనగా అందులో ఒకరి వయస్సు 5 సంవత్సరాలే.

పిల్లల పేర్లు:

చి. భౌమిక్ సాయి దత్తా నాగమంత్రి - 5 సం.

చి. గగన్ కార్తికేయ కరకవలస - 5 సం.

చి. మయాన్ష్ పట్నాయక్ - 6 సం.

చి. బి. రితిషా - 11 సం.

చి. సైషా పట్నాయక్ - 9 సం.

చి. సుజీవ్ రాయగడ - 9 సం.

చి. తనూష్ పట్నాయక్ - 6 సం.

చి. తన్వీ దేవి నాగమణి - 10 సం.

చి. వెంకుమహంతి నైత్రిషా - 5 సం.

ఈ కథలను ఆంగ్లం మరియు తెలుగు భాషలలో వర్ణించారు. పిల్లలు అద్భుతమైన స్థాయి ఉత్సాహాన్ని ప్రదర్శించారు. వారు విభిన్న శైలిలో కొన్ని అద్భుతమైన కథలను ఎంచుకున్నారు. అద్భుతమైన ప్రయత్నం, మరియు ప్రతిభ కలగలిపి ప్రస్తుతించారు. ఇది కేవలం కథాకథనాల విషయం కాదు, ఇది వారి విశ్వాసం మరియు ఊహ నైపుణ్యాలు, మరియు అన్నింటికీ మించి కథనం, వాయిస్ మాడ్యులేషన్ మరియు వ్యక్తీకరణలు వంటి అంశాలన్నీ ప్రశంసనీయం.

తెర వెనుక, కథల రికార్డింగ్ లను వారి తల్లిదండ్రులు బాస్కెట్ ఆఫ్ టేల్జ్ కు పంచుకున్నారు. ఎడిటింగ్, గ్రాఫిక్స్, మరియు పబ్లిషింగ్ లను బాస్కెట్ ఆఫ్ తలేజ్ టీమ్ - సుమన్ పట్నాయక్ మరియు శ్రీవల్లి (యుఎస్ఎ) - వి శశాంక్ మరియు గౌరవనీయ ప్రధాన కార్యదర్శి శ్రీ హరి మోహన్ పాత్రో నేతృత్వంలోని ఎఐపిఎస్ కెఎ ఆర్గనైజింగ్ టీమ్ మద్దతుతో చేశారు.

శ్రీ బి రమేష్, శ్రీ వి ఉమా మహేశ్వర్ రావు, శ్రీమతి శ్యామల పట్నాయక్, శ్రీమతి పక్కి రాగ చంద్రిక, మరియు శ్రీమతి బి రష్మి శశాంక్ లకు ప్రత్యేక ధన్యవాదాలు.

ముఖ్యంగా, చాలా ప్రోత్సాహకరంగా మరియు మద్దతుగా ఉన్నందుకు తల్లిదండ్రులందరికీ ధన్యవాదాలు!

పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రాలు కూడా ప్రదానం చేయబడ్డాయి.

మన జీవితంలోని తొలి రోజులు మరియు సంవత్సరాల్లో మనంప్రేమించిన కథలు సాధారణ వినోదాన్ని అధిగమిస్తాయి - అవి శక్తివంతమైన జ్ఞాపకాలను విత్తతాయి మరియు మధురస్మృతులు ను రేకెత్తిస్తాయి. అవి ప్రపంచం గురించి మరియు ఒకరి గురించి ఒకరికి బోధిస్తాయి. అవి జీవితమంతా మనతో తీసుకెళ్లే జీవన కథనంలో భాగం అయ్యాయి. చిన్న వయస్సు నుండి పిల్లలలో కథలు మరియు కథాకథనాల మాయాజాలాన్ని నాటాలని మేము తల్లిదండ్రులను కోరుతున్నాము. ఇది వారికి ఆత్మవిశ్వాసం గల వక్తలు కావడానికి మాత్రమే కాకుండా మంచి మనుషులుగా మారడానికి కూడా సహాయపడుతుంది!

యూట్యూబ్ లో బాలవేదిక పిల్లల కథలు వినండి:

YouTube: Basket of Talez - Audiostories for Children

Website: https://basketoftalez.wixsite.com/audiostories

Facebook/Instagram: @basketoftalez

ధన్యవాదాలు

ఎఐపిఎస్ కెఎ బాల వేదిక బృందం మరియు బాస్కెట్ ఆఫ్ టేల్జ్

*- సుమన్ పట్నాయక్ సంకలనం*








| Name of the Child | Childs Age | Parents Name |
|---|---|---|
| Jayashwin Choudhary | 11 | Mr & Mrs. Shyamal Choudhary |
| Nandika Choudhary | 5 | Mr & Mrs. Shyamal Choudhary |
| V. Monal | 8 | Mrs. V. Deepika |
| V. Naitrisha | 5 | Mrs. V. Deepika |
| Karkavalasa Gagan Karthikeya | 5 | Mrs. K.Deepthi |
| Rayagada Sujeev | 9 | Mr. Rayagada Sravan |
| Tanvi Devi Nagamanthri | 10 | Mr. Kameswara Rao Nagamanthri |
| Bhaumik Sai Datta Nagamanthri | 5 | Mr. Kameswara Rao Nagamanthri |
| Ritisha Patnaik | 11 | Mr & Mrs. B Rohit |







# సౌభ్రాతృత్వ పుట — ఎ.ఐ.పి.ఎస్.కె.ఎ

## ఎఐపిఎస్ కెఎ వారి వాట్సప్ గ్రూప్ 'బాలవేదిక'లో తెలుగు నేర్చుకోండి








పిల్లల అవుట్ అఫ్ ది బాక్స్ తెలుగు శిక్షణ కై సృష్టించబడ్డ వాట్సాప్ గ్రూపు!

"మీరు చిన్నప్పుడే సాధ్యమైనంత వరకు నేర్చుకోండి. పెద్దయ్యాక చాలా బిజీగా ఉంటారు!"

బాలవేదిక బృందంలో ఒక మెంటార్ గా ఉండటం నాకు చాలా సంతోషంగా ఉంది.

తెలుగు రాష్ట్రాలకు దూరంగా ఉన్న శిష్టకరణలందరికీ తెలుగు నేర్చుకోవడానికి ఇదొక సువర్ణావకాశం.

తెలుగు నేర్చుకోవడానికి పిల్లలతో పాటు వారి తల్లిదండ్రుల పట్ల కూడా చాలా ఉత్సాహాన్ని నేను చూస్తున్నాను. వారు అచ్చులు మరియు కొన్ని హల్లుల అభ్యసన పూర్తి చేశారు.



తెలుగులో మరిన్ని ఉత్తేజకరమైన, ఆసక్తికరమైన కార్యక్రమాలను త్వరలో నిర్వహించడం జరుగుతుంది.

మనందరికీ ఆల్ ది బెస్ట్!

*-పక్కి రాగ చంద్రిక, వరంగల్*

# — ఢిల్లీ



## ఢిల్లీ శిష్టకరణాల సమాగమం

ఒక చక్కని ఆదివారం నాడు, అంటే 12-12-2021 న, న్యూఢిల్లీ రాజధాని నగరంలో మరియు చుట్టుపక్కల నివసిస్తున్న శిష్టకరణం కుటుంబాలు తల్కటోరా గార్డెన్స్ లో ఒక సమాగమము కోసం గుమిగూడాయి, ఈ కార్యక్రమాన్ని డబ్బీరు లక్ష్మణ దాస్ గారు, శ్రీ డబ్బీరు భరత్ కుమార్ గారు మరియు శ్రీమతి మాధవీలత గారు వంటి చురుకైన నాయకులు మొదటిసారిగా ఏర్పాటు చేశారు. ఆ రోజున పిల్లలు, స్త్రీలు, పురుషులు మరియు యువకులు అందరూ తమ సాహిత్య ప్రతిభను, తేలిక సంగీతం, గానం, ఫన్నీ కథలు మరియు జోకులు మొదలైనవాటిని ప్రదర్శించడం ద్వారా ఆనందించారు. నిర్వహించబడిన విభిన్న పోటీలలో అందరూ పాల్గొన్నారు, ప్రతి కుటుంబానికి కనీసం రెండు బహుమతులు వచ్చాయి. హంగామా ఉదయం 10 గంటలకు ప్రారంభమై, అల్పాహారం, అద్భుతమైన నాన్ వెజ్ లంచ్, సాయంత్రం టీ మరియు స్నాక్స్ మొదలైనవాటితో సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. మన శిష్టకరణం నాయకులు శ్రీ నౌపాడ సత్యనారాయణగారు కూడా హాజరయ్యారు.

అందరికీ హృదయపూర్వక అభినందనలు.





# — ఛత్తీస్ గఢ్



## రాయ్ పూర్ మహిళల గెట్-టుగెదర్

రాయ్ పూర్ లో శిష్టకరణం లేడీస్ వింగ్ ఒక కార్యక్రమాన్ని నిర్వహించింది. చాలా మంది మహిళలు కలిసి ఆనందించారు. "ప్రతి మహిళ లోపల ఒక రాణి ఉంది. ఎలాంటి సరిహద్దులు లేకుండా ఆమెను గౌరవం, శ్రద్ధ మరియు ప్రేమతో చూసుకోండి. ఆమె ప్రపంచ కిరీటం, కీర్తిమయి, తార, చక్రవర్తిని, పరిపాలకురాలు మరియు ఆమె మహారాణి!" అని శ్రీమతి సంధ్య రాజ్ అన్నారు.









# సౌభ్రాతృత్వ పుట — కలం స్నేహితులు


## వారం... వారం... సోమవారం

శ్రీ గౌరి ప్రసాద్ కరకవలస వారం వారం సోమవారం కార్యక్రమములో 6/12/21 "ఆరుద్ర" గారు చెప్పిన కాబోయే కథకులకు పనికి వచ్చే చిట్కాలు సమూహం లో పంచుకున్నారు. చదవండి మరి...



కాబోయే కథకులకు పనికొచ్చే చిట్కాలు


ఆరుద్ర



నా పేరు అచ్చులో పడింది!!

28.8.92 స్వాతి సపరివార పత్రిక 19





- రాసిన కథలో కామాలూ, ఫుల్ స్టాపులూ మీరే పెట్టడం మంచిది. (సంపాదకులు కాంపోజిషన్లు దిద్దే ఉపాధ్యాయుడు కాదు.)
- కథని ఈ కొసనుంచీ ఆ కొసదాకా పాడుస్తూ రాసేయకండి. పేరాగ్రాఫులుండాలి. మరీ ఒక వాక్యం ఒక పేరాగ్రాఫుకింద వ్రాయకండి. (పేరాలుగా కథని ఎందుకు విభజించాలో కూడా చెప్పమంటారా? అన్నీ చెప్పేస్తే అంతట మీరేం తెలుసుకుంటారు. పది మంచి కథలు చదివి ఊహించండి.)
- రాసిన కథని పత్రికలో అచ్చువెయ్యడానికి మీరేం డబ్బు ఇవ్వక్కర్లేదు. మీ కథ వేసుకుంటే వాళ్లే మీకిస్తారు. (తృణంకాదు, పణం!) అందుచేత 'మేమెంత డబ్బుకట్టాలి?' అని ఉత్తరాలు రాయకండి.
- మీ కథ సంపాదకుడికి నచ్చకపోతే, అది అతడు బుట్టదాఖలా చేస్తాడు. మీకు తిరిగి పంపించేయాలంటే స్టాంపులు జతచేసి పంపండి. (ఎంత బరువుకి ఎన్ని స్టాంపులో తెలుసుకొని మరీ.)
- మీరు రాసిన కథ మీరే చదివి వినిపిస్తే గాని, తెలియని దస్తూరీలో రాయకండి. (ఒకానొక డాక్టరు గారు పెళ్ళానికి ఉత్తరం రాశాడుట. ఆ దస్తూరీ తెలియక మందులషాపుకెళ్ళి మందులు కట్టేవాళ్లే చదవమందట. అతగాడు మనసులోనే చదువుకొని లోపలకెళ్ళి ఒక మందు తీసుకొచ్చి, చేతిలో పెట్టి మూడురూపాయలు ఖరీదన్నాడట!!)
- రాసిన కథ వెంటనే పత్రికలో పడకపోతే నిరుత్సాహపడకండి. మీ రచనలు ఎన్ని తిరిగివచ్చేసినా బాధపడకండి. (ఆదిలో నా రచనలకూ అదే గతి పట్టింది. అప్పుడు తెగ బాధపడినా, ఇప్పుడు సంతోషిస్తున్నాను. ఏమంటే అవి ఆనాడు అచ్చుపడితే వాటిని ఇవాళ నేనే చదువుకొని సిగ్గుపడతాను.)



- కనుక కథ రాసిన వెంటనే పంపకండి. రాసిన వేడిలో బాగానే వుండొచ్చు. కనీసం వారం రోజులు పోయాక ఒకసారి మీరే చదువుకోండి. ఇది ఇంకొకడు రాసి పత్రికలో పడితే, నేను చదువుతానా అని ప్రశ్నించుకోండి. సమాధానం ఏం చెప్తుకుంటారో దాన్నిబట్టి సంపాదకుడికి పంపించండి. గుడ్‌లక్!

(ఆంధ్రపత్రిక సౌజన్యంతో)

# సౌభ్రాతృత్వ పుట — కలం స్నేహితులు

## చిత్రకవితలు

చిత్రకవితలు లో డిసెంబర్ నెల బుధవారాల్లో ఒకటో తారీఖున కీ.శే. సిరివెన్నెల సీతారామ శాస్త్రి గారి కవితలు, రెండోవారం 8 న పల్లెసీమలు-పట్టుకొమ్మలు, మూడో వారం 15 నాడు పే టీమ్ తో యాచకుడు, 22 నాడు విక్రమ్ భేతాళుడు పట్టుదల, 29 నాడు ఎర్రని పూర్ణ చంద్రుడి మీద కవితలు సుమారుగా 40 మంది శిష్టకరణ కవులు పాల్గొన్నారు.









## బెలగాం వారి సాహిత్య పురస్కారాలు



సాహితీ రంగంలో చేసిన కృషికి గాను శ్రీ బెలగాం భీమేశ్వరరావు అనేక పురస్కారలు పొందారు. వాటిలో కొన్ని: -

- 1992లో బొబ్బిలికి చెందిన విజ్ఞాన వివర్ధిని సంస్థ బాలసాహిత్యానికి పురస్కారం.
- 2002లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం.
- 2004లో ఎమ్మెన్కే - ఆంధ్రజ్యోతి సంయుక్త పురస్కారం.
- 2015లో 'శ్రీమతి మంచిపల్లి సత్యవతి' స్మారక ఉగాది బాలసాహితీ పురస్కారం.
- 2015లో తెలుగు రక్షణ వేదిక 'బాలసాహిత్య భూషణ' బిరుదు
- 2015లో డా. ఎన్.మంగాదేవి బాలసాహిత్య పురస్కారం
- 2017లో రావూరి భరద్వాజ కళాపీఠం ద్వారా 'గంగిశెట్టి చిరంజీవి' బాలసాహిత్య పురస్కారం
- 2017లో పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం
- 2019 లో కేంద్ర న సాహిత్య అకాడమీ వారి బాల సాహిత్య పురస్కారం

డిసెంబర్ లో ఈనాడు, సాక్షి లో ప్రచురితాలు... ఇక్కడ:


చిన్నారి
గురువారం 23 డిసెంబర్ 2021
అందాల పాపాయి
Thu, 23 December 2021
epaper.prajasakti.com/c/65127550


ఈనాడు
చిన్ని ఆశ.. పెద్ద ఆశయం!
Date : 24/12/2021 EditionName : ANDHRA PRADESH PageNo : 23

## ఎన్ హెచ్ ఆర్ సి సమావేశం లో కలం స్నేహితులు

అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా గాజువాక SBT హోటల్ లో డా. శ్రీ సంపత్ కుమార్ (ఎం.ఎచ్.ఆర్.సి. ఛైర్మెన్) మరియు వివిధ జిల్లాల నుండి వచ్చిన కార్యవర్గ సభ్యులతో సమావేశం జరిగినది. ఈ యొక్క కార్యక్రమానికి కలం స్నేహితులు కళావేదిక శ్రీ బలివాడ సత్యారావు గారికి ఆహ్వానం అందగా, వారు గాజువాక లో లేని సందర్భంగా శ్రీ వాడాడ చంద్రశేఖరరావు ఈ కార్యక్రమానికి హాజరై తన స్వీయ రచనలో నాలుగు పాటలు పాడి కలంస్నేహితులు కళావేదిక కోసం చెప్పడం జరిగినది. ఎంతో మంది పెద్దలు పాల్గొన్న




ఈ సభలో ఇటువంటి అవకాశం కల్పించిన శ్రీ బలివాడ సత్యారావు గారికి మరియు కలం స్నేహితులు కళావేదిక అడ్మిన్ బృందానికి శ్రీ వాడాడ చంద్రశేఖరరావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు

## కలం స్నేహితుల అపూర్వ కలయిక

గజపతి నగరంలో కలంస్నేహితులు గ్రూప్ లో ఉన్న 6గురు సభ్యుల అపూర్వ కలయిక:

శ్రీ బి. నాగభూషణరావు, శ్రీ బి. సత్యా రావు, శ్రీ బి. సుధాకర్ పట్నాయక్, శ్రీ కె. శ్రీనివాసరావు, శ్రీ పి. శ్రీనివాస రావు మరియు శ్రీ కె. రమణ మూర్తి.



## సిరివెన్నెల సంస్మరణ సభలో ...

14/12/21 విశాఖపట్నం బివికె కాలేజీ లో జరిగిన సిరివెన్నెల సంస్మరణ సభలో శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ పాల్గొని, ప్రసంగించారు.



# వివాహ వేదిక



Vivaha Vedika

వివాహ వేదిక

SISTAKARANAM IKYAVEDIKA శిష్టకరణం ఐక్యవేదిక

వివాహ వేదిక లేఖ తరపు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.

## భావి వధూవరులు



| | |
|---|---|
| పేరు | సత్యశరణ్య |
| ఇంటిపేరు | నందివాడ |
| తండ్రి పేరు | స్వర్గీయ ఎస్.వెంకటేశ్వర |
| గోత్రం | విశ్వామిత్ర |
| పుట్టిన తేది | 29-Aug-1992 |
| నక్షత్రం | ఉత్తర ఫల్గుణి |
| ఎత్తు | 5' 2" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి CTS. |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | 4 సం. లోపు మ్యాచ్లు, హైదరాబాద్, చెన్నై, |

| | |
|---|---|
| పేరు | హారిక |
| ఇంటిపేరు | పక్కి |
| తండ్రి పేరు | జగదీశ్వర్ రావు |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 25-Aug-1997 |
| నక్షత్రం | కృత్తిక |
| ఎత్తు | 5' 6" |
| రంగు | తెలుపు |
| వృత్తి | |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | B.COM |
| ప్రాధాన్యత | ప్రభుత్వ, బ్యాంకింగ్, ఫ్రొండర్డ్ MNC లో |

| | |
|---|---|
| పేరు | అశ్విని |
| ఇంటిపేరు | నాగుమంత్రి |
| తండ్రి పేరు | ఎస్.వెంకట్ కామరాజ |
| గోత్రం | ఆంగిరస |
| పుట్టిన తేది | 7-Jul-1991 |
| నక్షత్రం | అశ్విని |
| ఎత్తు | 5' 7" |
| రంగు | తెలుపు |
| వృత్తి | |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | సాఫ్ట్వేర్ లేదా ప్రభుత్వ ఉద్యోగాలు; |



| | |
|---|---|
| పేరు | అరుణ్ కుమార్ |
| ఇంటిపేరు | జఘుమహంతి |
| తండ్రి పేరు | జె.కృష్ణారావు |
| గోత్రం | శ్రీవత్సల |
| పుట్టిన తేది | 26-Jan-1989 |
| నక్షత్రం | ఉత్తరా |
| ఎత్తు | 5' 6" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | B.ARCH |
| ప్రాధాన్యత | డిగ్రీ, పాన్-ఇండియా |

| | |
|---|---|
| పేరు | నరేష్ |
| ఇంటిపేరు | రావిపల్లి |
| తండ్రి పేరు | ఆర్.వి.ఎస్.శివరాం ప్రసాద్ |
| గోత్రం | శాండిల్య |
| పుట్టిన తేది | 19-May-1992 |
| నక్షత్రం | మూల |
| ఎత్తు | 5' 8" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి సినాప్స్ |
| పనిచేసే స్థలం | బెంగళూరు |
| విద్యార్హత | ME / M.TECH |
| ప్రాధాన్యత | ఆంధ్ర; |

| | |
|---|---|
| పేరు | విజయ్ కుమార్ |
| ఇంటిపేరు | నాగూరు |
| తండ్రి పేరు | నీలమణి దుర్గా ప్రసాద్ |
| గోత్రం | భరద్వాజ |
| పుట్టిన తేది | 18-Jan-1986 |
| నక్షత్రం | అశ్విని |
| ఎత్తు | 5' 2" |
| రంగు | చామనఛాయ |
| వృత్తి | వ్యాపారం మీసేవ మరియు డాక్యుమెంట్ కన్సల్టెన్సీ |
| పనిచేసే స్థలం | విజయనగరం |
| విద్యార్హత | MBA |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | సంతోష్ |
| ఇంటిపేరు | చింతపం |
| తండ్రి పేరు | సి.హెచ్.వెంకటరమణ |
| గోత్రం | సెంకిష |
| పుట్టిన తేది | 21-Jul-1992 |
| నక్షత్రం | రేవతి |
| ఎత్తు | 0 |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రభుత్వ ఉద్యోగి ఎస్ బిఐ |
| పనిచేసే స్థలం | జగ్గయ్య పేట, విజయవాడ, |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | స్నేహపూర్వక కుటుంబం, ఉద్యోగం, |

| | |
|---|---|
| పేరు | హేమంత్ రావ్ |
| ఇంటిపేరు | రఘుపాత్రుని |
| తండ్రి పేరు | ఆర్.హర గోవిందరావు |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 8-Aug-1998 |
| నక్షత్రం | ధనిష్ఠ |
| ఎత్తు | 5' 6" |
| రంగు | గోధుమ రంగు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి ఎపి స్టేట్ ఫైబర్నెట్ లిమిటెడ్ |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | |

### మరిన్ని ప్రొఫైల్స్ ఆన్ లైన్ లో

ఈ పేజీలో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరిగింది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికే. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA

ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS

*వివరాలకు సంప్రదించండి: నరేష్ దశిమంత్రి - 96405 67625*

# మన యూట్యూబర్స్

## "తెలుగు వెబ్ గురూ"




సాఫ్ట్ వేర్ ఉద్యోగం చాలా మందికి ఒక లక్ష్యం. అటువంటి లక్ష్యంని చేరుకోవడానికి తెలుగు మీడియం నుండి వచ్చిన అభ్యర్థులు తనలా ఇబ్బంది పడకూడదు అని తెలుగు లో ప్రోగ్రామింగ్ వీడియోస్ అందరికీ అర్థమయ్యేలా అందించాలనే సంకల్పంతో "తెలుగు వెబ్ గురూ" (telugu web guru) అనే యూట్యూబ్ ఛానల్ ని స్టార్ట్ చేశారు మన డబ్బీరు సంతోష్ రాజు.

ఇప్పటికే చాలా కోర్సులను క్రియేట్ చేసి లక్ష కు పైన subscribers ని సంపాదించుకోగలిగారు. తను అందించే ఈ కోర్సుల వలన చాలా మందికి ఉద్యోగం సాధించడంలో సహాయపడుతుండటంతో పాటు తనకి కూడా ఎంతో సంతృప్తిని, ఎంతో కొంత సంపాదనను కూడా తెచ్చి పెడుతున్నాయని చెబుతున్నారాయన.

ఈ సందర్భం లో ఆయన మనతో పంచుకున్న కొన్ని విషయాలు :

మన లో ప్రతి ఒక్కరికి ఏదో ఒక దానిలో ప్రతిభ ఉంటుంది. దానిని మనలోనే దాచుకోకుండా అందరితో పంచుకోవడానికి, అలాగే మరికొంతమంది ప్రతిభని పెంచడం లో సహాయపడటానికి మనకి ఉన్న అద్భుత అవకాశం యూట్యూబ్ ఛానల్. ఇది పూర్తిగా ఉచితం. దానిని మనలో ఉండే ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి. ఇది మనకి చాలా సంతృప్తిని ఇవ్వడం తో పాటు ఒక సంపాదన మార్గం గా కూడా ఉపయోగపడుతుంది. మంచి కంటెంట్ అందిద్దాం అని వచ్చే ప్రతీ ఛానెల్ని కూడా వీక్షకులు ఎప్పుడూ ఆదరిస్తూనే ఉంటారు. ఛానల్ ప్రారంభించిన మొదట్లో అంతగా ఆదరణ ఉండదు. అయినా సరే మన కంటెంట్ మీద నమ్మకం ఉంచి వీడియోస్ ఎవరైతే నిర్విరామం గా చేస్తూ ఉంటారో అటువంటి ప్రతీ ఛానల్ కూడా సక్సెస్.

ఈ క్రమం లో మీకు ఎటువంటి సలహాలు, సూచనలు కావాలన్నా మీరు ఎప్పుడైనా ఆయనను email / Instagram / telegram లో సంప్రదించవచ్చు.


సంతోష్ రాజు డబ్బీరు

teluguwebguru@gmail.com

ఇన్ స్టాగ్రామ్ ఐడి: teluguwebguru

టెలిగ్రామ్ ఐడి: santoshrajudabbiru




మనకోసం యూట్యూబర్లు శిష్టకరణం వాట్సప్ గ్రూప్ 15-7-21 న ప్రారంభించబడింది. దీనిలో 134 మంది సభ్యులు ఉన్నారు, వీరిలో 45 మంది యూట్యూబర్లు మరియు ఇతరులు వీక్షకులు. ఇక్కడ మరో 120 మంది సభ్యులు చేరవచ్చు.

- కాబట్టి గ్రూపులో పాల్గొనడం కొరకు ఈ లింక్ ద్వారా చేరండి. https://chat.whatsapp.com/JvZmFCRf3hr9wJesfDn6lg
- లేఖ డిసెంబర్ సంచికలో కేటగిరీలతో జాబితాను కూడా ప్రచురించాము.
- మన వెబ్ సైట్ లో కూడా మా యూట్యూబర్లు వివరాలు ఇవ్వబడ్డాయి: https://skiv.online




# ఆరోగ్యమస్తు

## దంత సంరక్షణ కొరకు గమనించండి












































## సౌందర్యమస్తు

# మంచి చర్మంతో గొప్ప అనుభూతి!

**చలి కాలం వచ్చేసింది ............................**

**చర్మ సంరక్షణ:**

మనలో చాలా మంది శీతాకాలంలో చాలా చర్మ సమస్యలను ఎదుర్కొంటారు. వాటిని పరిహరించడం కొరకు మనం ఏమి చేయగలమో చూద్దాం:

- వాతావరణం చల్లగా ఉంటుంది కాబట్టి మనకు దాహం అనిపించదు. కానీ ఇది మన చర్మం తేమను కూడా తగ్గిస్తుంది. కాబట్టి, క్రమం తప్పకుండా నీటిని తాగండి.
- మాయిశ్చరైజర్ ను సరైన రీతిలో అప్లై చేయడం ద్వారా మీ చర్మాన్ని కాపాడుకోండి
- ముఖం కడగడానికి 15 నిమిషాల ముందు కొబ్బరి నూనె, జింగెల్లీ ఆయిల్ (నువ్వుల నూనె), మిల్క్ క్రీమ్, తాజా వెన్న మొదలైన సహజ మాయిశ్చరైజర్ లను సవ్యదిశలో మరియు అపసవ్యదిశలో అప్లై చేయడం వల్ల మీకు మృదువైన చర్మం లభిస్తుంది.





- పొడి చర్మాన్ని నివారించడానికి తేలికపాటి సబ్బును ఉపయోగించండి.
- స్నానం చేసిన తర్వాత లేదా ముఖం కడిగిన తర్వాత మీ చర్మానికి సరిపోయే మంచి మాయిశ్చరైజర్ ను అప్లై చేయండి.
- చేతులు మరియు కాళ్లను నిర్లక్ష్యం చేయవద్దు. మాయిశ్చరైజర్ అప్లై చేయడం తప్పనిసరి.

**పాదాల్లో పగుళ్లు:**

నాతో సహా చాలా మంది ఎదుర్కొంటున్న చాలా పెద్ద సమస్య

- మీ పాదాలకు సంరక్షణ ఇవ్వడానికి ప్రత్యేకంగా సమయం ఇవ్వండి
- నిమ్మరసం మరియు ఒక స్పూన్ మైల్డ్ షాంపూ కలిపిన గోరువెచ్చని నీటితో ప్యూమిస్ స్టోన్ లేదా ఫుట్ స్క్రబర్ ఉపయోగించి వాటిని కడగండి.
- కడిగిన తర్వాత సరైన మాయిశ్చరైజర్ అప్లై చేయండి
- సాక్స్ ధరించి ఎన్నడూ పడుకోవద్దు. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు
- కొబ్బరి నూనె, పసుపు పొడి మిశ్రమాన్ని పాదాలకు పట్టించి 30 నుంచి 45 నిమిషాల తర్వాత కడిగేయాలి. కొబ్బరి నూనె చర్మాన్ని తేమగా చేస్తుంది మరియు పసుపు పొడి పాదాల పగుళ్లకు యాంటీబయాటిక్ గా పనిచేస్తుంది.




**శీతాకాలపు చర్మ సమస్యల యొక్క అనవసరమైన చిరాకును నివారించడానికి ప్రయత్నించండి.**

*- పక్కి రాగ చంద్రిక, వరంగల్*

తన విలువైన అంతర్దృష్టులను పంచుకున్నందుకు 'లేఖ' తరపున ఆమెకు ధన్యవాదాలు.

# గోరులతో పోజు ఎలా ఇవ్వాలో తెలుసుకోండి







హైదరాబాద్ కు చెందిన సుదీప్తి బెహరా ఇక్కడ 'లేఖ'లో మరోక విధమైన పోజు ప్రదర్శిస్తున్నారు. గోళ్లకు ఎలా పోజు ఇవ్వాలో అన్నది ఆసక్తికరమైన విషయం.

ఆమె దివంగత శ్రీ డాక్టర్ గోపీనాథ్ బెహరా కుమార్తె, శ్రీ మార్తాండరావు బెహరా మనవరాలు. ఆమె ఒక ఫ్యాషన్ ఔత్సాహికురాలు, వ్యవస్థాపకురాలు, ఒక బొటిక్ నడుపుతున్నారు. ఆమె గాయని మరియు ఫిట్ నెస్ ఫ్రీక్ కూడా.

# ప్రతిభాస్థలి

## జిమ్నాస్టిక్ వండర్ బోయ్ చి. నవదీప్



మాస్టర్ డబ్బీరు వెంకట నవదీప్ సాయి పట్నాయక్

10 సంవత్సరాలు

మేరు ఇంటర్నేషనల్ స్కూల్, హైదరాబాద్

విఆర్ జిమ్నాస్టిక్స్ అకాడమీ: వెంకట్ & రాజు

డబ్బీరు వెంకట నవదీప్ సాయి పట్నాయక్ తన 3వ ఏట జిమ్నాస్టిక్స్ చేయడం ప్రారంభించి చాలా బాగా పురోగమించాడు. జిమ్నాస్టిక్స్ అతని ప్రేమ మరియు అభిరుచి. 3 సంవత్సరాల వయస్సులో ఇంటర్ స్కూల్ పోటీల్లో పాల్గొనడం ప్రారంభించి 5 సంవత్సరాల వయస్సులో జిల్లా స్థాయి పోటీకి చేరుకున్నాడు. 7 సంవత్సరాల వయసులో రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొని ఇప్పటివరకు 16 పతకాలు సాధించాడు.

సాధించిన విజయాలు

- మే, 2015: జిహెచ్ ఎంసి జిమ్నాస్టిక్స్ గోల్డ్ మెడలిస్ట్.
- డిసెంబర్, 2015: ఇంటర్ స్కూల్ (హైడ్) జిమ్నాస్టిక్స్ గోల్డ్ మెడలిస్ట్.
- ఏప్రిల్, 2017: రంగారెడ్డి జిల్లా గోల్డ్ మెడలిస్ట్.
- మే, 2017: జిహెచ్ ఎంసి జిమ్నాస్టిక్స్ గోల్డ్ మెడలిస్ట్.
- మే, 2017: ఇంటర్ స్కూల్ (హైదరాబాద్) జిమ్నాస్టిక్స్ గోల్డ్ మెడలిస్ట్.
- ఏప్రిల్, 2018: రాకెజ్ జిమ్నాస్టిక్స్ అకాడమీ సిల్వర్ మెడలిస్ట్.
- సెప్టెంబర్, 2019: కెవిబిఆర్ ఇండోర్ స్టేడియం జిమ్నాస్టిక్స్ సిల్వర్ మెడలిస్ట్.
- నవంబర్, 2019: రంగారెడ్డి జిల్లా జిమ్నాస్టిక్స్ సబ్ జూనియర్ ఛాంపియన్.
- ఫిబ్రవరి, 2020: హైదరాబాద్ ఇండోర్ స్టేడియం సబ్ జూనియర్ ఛాంపియన్.
- నవంబర్, 2021: విజె అకాడమీ జిమ్నాస్టిక్స్ గోల్డ్ మెడలిస్ట్.
- నవంబర్, 2021: రంగారెడ్డి జిల్లా సబ్ జూనియర్ ఛాంపియన్

## ఆణిముత్యం చి. దేదీప్య



శిష్టకరణ సేవా సంఘం. ఎండాడ బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ శ్రీ డొంకాడ అనిల్ కుమార్ గారి ఏకైక పుత్రిక...

చిరంజీవి. డొంకాడ అనురాధ మణి (దేదీప్య)

చిన్నారి వయసు 5 సంవత్సరాలు.

తన 4 సంవత్సరాల వయసులోనే రైమ్స్ వరల్డ్ కప్ చాంపియన్షిప్ పోటీలో జాతీయ స్థాయి లో నాలుగో స్థానం సాధించింది.

మన కులంలో పుట్టిన ఆణిముత్యం చిన్నారి డొంకాడ అనురాధ మణి ఇప్పుడు భగవద్గీత శ్లోకములు అభ్యాసం చేస్తుంది.



రేపు భవిష్యత్తులో జరగబోయే పోటీల్లో మరెన్నో విజయం సాధించాలని...

ఉన్నత శిఖరాలను చేరాలని...

మన కులానికి కీర్తిప్రతిష్టలు తేవాలని..

మనందరం ఆశీస్సులు అందిస్తూ ప్రోత్సహిద్దాం.

ఇట్లు

*శంకర్రావు కల్లేపల్లి. ప్రధాన కార్యదర్శి.*
*శిష్టకరణ సేవా సంఘం.*
*ఎండాడ బ్రాంచ్: విశాఖపట్నం*

## నైల్ పెయింటింగ్ తో నివాళి


శ్రీ ప్రసాద్ పక్కి చేతి గోరు (నైల్ పెయింటింగ్) తో ఆర్మీ సి.డి.ఎస్. జనరల్ బిపిన్ రావత్ చిత్రాన్ని వేసి నివాళి అర్పించారు.

శ్రీ ప్రసాద్ తాను తరచు సృష్టించే అనేక ప్రముఖుల నెయిల్ పెయింటింగ్లతో మంచి పేరు తెచ్చుకున్నారు.



## సైకిత శిల్పి నివాళి

హెలికాప్టర్ ప్రమాదం లో 90 శతం కాలిన గాయాలతో బయటపడి, కొద్దీ రోజుల తరువాత కన్ను మూసిన కెప్టెన్ వరుణ్, ఆసుపత్రి లో ఉండగా అయన కోలుకోవాలి అని ప్రార్థిస్తూ సైకిత శిల్పి పట్నాయక్ వేసిన ఇసుక కట్టడం, పూరి తీరం లో పలువురిని ఆకర్షించింది.




## వ్యాసం శీర్షిక



చి. డబ్బీరు నీహారిక ఈ నెలలో పలు చోట్ల నృత్య కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకుంది.

- 12-12-2021 న గోకవరం లో శ్రీ గరికపాటి నరసింహారావు చే ఆశీర్వదించబడింది.
- 18-12-2021 న రంగంపేట, ఇ.జి. జిల్లా పిరమిడ్స్ జ్ఞాన మందిర్ (సుభద్రంపేట) లో.
- 23-12-2021 న ఆదిత్య డిగ్రీ కళాశాల,





# భువన కరణం

## శిష్టకరణ కవితా శిఖామణి భావశ్రీ

“తెలుగు జాతి నాది తెలుగు సంస్కృతి నాది.. తెలుగు భాష నాది తెలుగు నాది... ఇతరమైన భాషలెన్ని నేర్చినగాని... తెలుగు విడువబోని తెలుగువాడ” అని ఎలుగెత్తి చాటి, తెలుగు వెలుగులు ప్రసరించిన అచ్చమైన కళింగాంధ్ర తెలుగు కవి భావశ్రీ. ‘ఎవరు నేర్పరి? మల్లెమొగ్గకు ఈ విలాసపు మందహాసం, ఎవరు నేర్పిరి? కవి కలానికి భవిష్యద్వాక్య విరచన’ వంటి గేయాలు; ‘కాని పనులు చేసినోళ్ళ కళ్ళను తెరిపిద్దాం’ లాంటి వైప్లవిక సందేశాలు; ‘దీర్ఘ గిరిసీమ లీయబ్ధి తీయలేక ప్రావులై దిద్దెనాదగు రూపమిట్లు’ అని ఎంతో హృద్యంగా మాతృగానం చేసిన సందర్భాలు భావశ్రీ స్వంతం.

తన రచనా చమత్కృతితో పఠితుల హృదయాల్లో చెరగని ముద్రవేసి, సిక్కోలు కీర్తిని దశదిశలా వ్యాపింపజేసిన ఘనుడీయన. అంతటి మహావ్యక్తి భావశ్రీ 2021 డిసెంబర్ 03 తేదీ తెల్లవాజామున గం: 3-30 ని: లకు ఆయన స్వగృహంలో పరమపదించారు.

అసలు పేరు వాండ్రంగి రామారావు. కలం పేరు మాత్రం భావశ్రీ. 1935వ సంవత్సరం జనవరి 26వ తేదీన శ్రీకాకుళం జిల్లా, జి.సిగడాం మండలం, సంతవురిటి గ్రామంలో సూర్యనారాయణ, అమ్మన్నమ్మ పుణ్య దంపతులకు జన్మించారు. ఈయన భార్య ప్రమీల. వీరికి నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ‘భావ’ నామ సంవత్సరములో పుట్టడం వల్ల తన కలానికి ‘భావశ్రీ’గా నామకరణం చేసుకున్నారు. భావశ్రీ ప్రాథమిక విద్య సంతవురిటిలో, ఉన్నత విద్య పొందూరులో, బేసిక్ టీచర్ ట్రైనింగ్ పార్వతీపురం పట్టణంలో, తదనంతరం ఉపాధ్యాయ వృత్తి చేస్తుండగానే దూరవిద్యగా బి.ఎ స్పెషల్ తెలుగు విద్యాభ్యాసాన్ని కొనసాగించారు. తొలుత మర్రివలస గ్రామములో ఉపాధ్యాయునిగా వృత్తి చేపట్టారు. స్వగ్రామంలో కొలువై ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి పేరున మొట్టమొదటగా భావశ్రీ ‘వేణుగోపాల సజ్జన వినుత శీల’ అనే పద్యంతో తన రచనా వ్యాసంగానికి పటిష్ఠ పునాదులు వేసుకున్నారు. పొందూరు ‘మహాదేవ గ్రంథాలయం’లో నెలకు రెండు అణాలు చెల్లించి, వారానికి రెండు పుస్తకాలు అద్దెకు తీసుకుని, గ్రామ పొలాల్లోకి వెళ్లి అధ్యయనం చేసేవారు. ఈ క్రమంలోనే గురజాడ, జాషువా, శ్రీశ్రీ, దాశరథి, రాయప్రోలు, ఆరుద్ర, తాతాజీ, మధునాపంతుల, వేదుల, కృష్ణశాస్త్రి వంటి ఉద్దండ సాహితీ మూర్తుల రచనలు చదువుతూ, భావశ్రీ తన సాహితీ వ్యాసంగానికి మరింతగా మెరుగులు దిద్దుకున్నారు. కవిగా, రచయితగా, విమర్శకునిగా, సమీక్షకుడిగా, అనువాదకునిగా, నాటక రచయితగా, పాత్రికేయునిగా, పృచ్ఛకునిగా, రేడియో ప్రసంగీకునిగా, నృత్య మరియు సంగీత రూపకాల సృష్టికర్తగా బహుముఖీనంగా వెలుగొందిన భావశ్రీ తనదైన శైలిలో సాహితీ సేద్యం చేస్తూ సాహితీప్రియుల హృదయాలను చూరగొన్నారు.

బహుశా ఇంత బహుముఖీనంగా వెలుగొందిన సాహితీవేత్త ఉత్తరాంధ్రలో లేరంటే అతిశయోక్తికాదు. ‘భావశ్రీ, పంచవటి, హృదయవీణ, క్రీస్తుపురాణం, చరమ చాంపేయాలు, మనుశోభలు, షేక్స్పియర్ రాగాలు, నవభారతం, భారత రామాయణం, వెన్నెల వెలుగులు, గేదాగీతాలు, రుక్మిణీకృష్ణ నాటకం’ మొదలగు శతాధిక గ్రంథాలను వివిధ సాహితీ ప్రక్రియలలో రచించడం గొప్ప విషయమే మరి. కలం పేరిట రాసిన తన తొలి గ్రంథం ‘భావశ్రీ’ 1972 లో ముద్రణకు నోచుకుంది. ఆ కావ్యమంతటా విశిష్టమైన భావ కవిత్వం పరిఢవిల్లుతుంది. ప్రముఖ హిందీ కవి మైథిలీ శరణ్ గుప్త హిందీ పంచవటికి తెలుగు అనువాదం భావశ్రీ ‘పంచవటి’. ఇది పూర్తి పద్య కావ్యం. ఇది 1973 లో వెలువడింది. మూలాన్ని యథాతథంగా ఉంచి, తెలుగు నేటివిటీకి అనుగుణంగా రాసిన స్వతంత్ర కావ్యంగా దీన్ని పేర్కొనవచ్చు. తన మిత్రులు ప్రముఖ రంగస్థల నటులు కీ:శే శ్రీ అమరవు సత్యనారాయణ కోరిక మేరకు 1976 వ సం:లో కేవలం 20 రోజుల్లో ‘రుక్మిణీకృష్ణ’ పౌరాణిక నాటకానికి రూపకల్పన చేసారు భావశ్రీ. శ్రీ సూర్యకళా నాట్యమండలి, అంపావిల్లి వారు ఈ నాటకాన్ని పలుమార్లు ప్రదర్శించడం జరిగింది కూడా. పోతనగారి భాగవతంలోని రుక్మిణీ కల్యాణం ఘట్టాన్ని కథావస్తువుగా తీసుకుని నాటకాన్ని ఆద్యంతమూ రసవత్తరంగా నడిపారు. ఈ నాటకానికి అప్పట్లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారు ముద్రణ కోసం ఆర్థిక సహాయం అందించారు. తిరుప్పావై తమిళ పాశురాలకు తెలుగు స్వేచ్ఛానువాదం ‘గేదాగీతాలు’ అనే కావ్యం. దీని ప్రచురణ నిమిత్తం టి.టి.డి ఆర్థిక సహాయం అందించింది. షేక్స్పియర్ సానెట్స్ కు ‘షేక్స్పియర్ రాగాలు’ పేరిట రాసిన తెలుగు అనువాదానికి తెలుగు విశ్వవిద్యాలయం వారు ఆర్థిక సహాయం ఇవ్వడం గమనార్హం. ‘భారత రామాయణం’ గీతికావ్యంలో ధీరోదాత్త భారత ప్రధానమంత్రిగా కొనియాడబడిన ఇందిరాగాంధీ జీవిత చరిత్ర, ‘వెన్నెల వెలుగులు’ పద్యకావ్యంలో నిష్కలంక ప్రధానమంత్రిగా ప్రఖ్యాతినొందిన శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి జీవనయానాన్ని భావశ్రీ ఎంతో సమగ్రంగా ఆవిష్కరించారు.

భావశ్రీ చలన చిత్ర రంగంలో కూడా ప్రవేశించారు. సజీవమూర్తులు, శాంతిసమరం, బందరుపిచ్చోడు, అగ్నిశిఖరం, అగ్నిరేఖ మొదలగు చలన చిత్రాలకు సుమారు 15 గీతాలను అందించారు. కాకపోతే కొన్ని చిత్రాలు విడుదలకు నోచుకోలేదు. మరికొన్ని ప్రజాదరణ పొందలేదు.



అందువల్లనే భావశ్రీ సినీ ప్రేక్షకులకు అంతగా పరిచయం కాలేదేమో! అని అనవచ్చు. నాగార్జున యూనివర్సిటీ వారు భావశ్రీ సాహిత్యంపై ఎం.ఫిల్ చేసేందుకు అవకాశం ఇచ్చారు. ఆంగ్లం, తెలుగు, సంస్కృతం, హిందీలలో ప్రవేశమున్న భావశ్రీ, పలు అవధాన కార్యక్రమాల్లో పృచ్ఛకునిగా ‘అప్రస్తుత ప్రసంగం’ చేయడంలో దిట్ట. 1987లో ఎ.పి ప్రభుత్వం నుంచి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. సాంస్కృతీ సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, జిల్లా శాఖ గౌరవాధ్యక్షులుగా, జిల్లా సాంస్కృతిక మండలి అధికార సభ్యునిగా పలు పదవులను చేపట్టడం విశేషం. వివిధ సాహితీ సంస్థలు ‘కళాబంధు, సాహితీ సింధువు’ లాంటి బిరుదులిచ్చి సత్కరించాయి. తెల్లని మేని ఛాయ, అంతే తెల్లని విశాల మనోమందిరం గల పరిపూర్ణ మూర్తిమత్వం నిండిన మనీషి భావశ్రీ. పిల్లాది మొదలు దారిపొడుగునా కనబడితే, వారిని ఎంతో ఆప్యాయంగా పలుకరించే స్వభావం భావశ్రీది. నిత్య శ్వేతాంబరధారియై, స్పష్టమైన భాషోచ్చారణతో అనునిత్యమూ పలికే భావశ్రీ పలుకులు అందరినీ ఆకట్టుకునేవి. నిజమైన సాహితీమూర్తికి నిలువెత్తు సాక్ష్యంగా భావశ్రీ గోచరిస్తారు. ఇంతటి సాహితీ సేవ చేసిన భావశ్రీ కేవలం ఉత్తరాంధ్ర ప్రాంతానికే పరిమితం కాకూడదు. యావదాంధ్ర తెలుగు సాహితీలోకానికి వెల్లువలా తెలియాలి. ఇంటిపట్టునే ఉంటూ, పుస్తక పఠనమే పరమావధిగా జీవించేవారు. అనునిత్యమూ ఏదోరాస్తూ, సాహితీ సృజనయే ఊపిరిగా చేసుకొని బ్రతికారు. గతేడాది వరకు పలు సాహితీ సదస్సులకు హాజరవుతూనే వచ్చారు. గత సంవత్సరం ‘రాజాం రచయితల వేదిక’ పై శాసనసభ పూర్వ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ చేతుల మీదుగా జరిగిన ‘సాహితీ సౌరభాలు’ పుస్తకావిష్కరణ సభకు భావశ్రీ నడవలేని స్థితిలో ఉండి కూడా, హాజరు కావడం ఆయన సాహితీ వినమ్రతకు నిదర్శనంగా చెప్పవచ్చు. ఆ వ్యాస సంపుటిలో భావశ్రీ వ్యాసమొకటి పొందుపరచడం ప్రాధాన్యత సంతరించుకుంది కూడా. ‘సాహిత్యం మనిషిని ఆదర్శ వ్యక్తిగా రూపొందిస్తే చాలదా’ అంటూ భావశ్రీ తరచూ పలికే పలుకులు సిక్కోలు సీమలో అనునిత్యమూ ప్రతిధ్వనిస్తూనే ఉంటాయి.

*- సేకరణ - జన్నుమహంతి వెంకట చంద్రబాబు*

# మన సాంప్రదాయ సంపద

## సంస్కృత వాక్యాలకి మూల శ్లోకాలు - మొదటి భాగం

మనం తరుచుగా వినే కొన్ని సంస్కృత వాక్యాలకి మూల శ్లోకాలు తెలుసుకోవాలని అనిపించడం సహజం కదా! అలాంటి వాటిని కొన్నింటిని మీకోసం సిద్ధం చేశారు, చూడండి.

ప్రతి నేలా కొన్ని వాక్యాలను 'లేఖ' మీ ముందుకు తీసుకువస్తుంది. ఈ నెల వాక్యాలు:

ధర్మో రక్షతి రక్షితః
సత్య మేవ జయతే
అహింసా పరమో ధర్మః
ధనం మూలమిదం జగత్
జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపి గరీయసి

ఇప్పుడు వీటి పూర్తి పాఠాలు చూదామా?

ధర్మ ఏవో హతో హంతి
ధర్మో రక్షతి రక్షితః
తస్మా ధర్మో న హంతవ్యో
మానో ధర్మో హతోవ్రధీత్

ధర్మాన్ని మనం ధ్వంసం చేస్తే, అది మనల్ని ధ్వంసం చేస్తుంది. దానిని మనం రక్షిస్తే, అది మనల్ని రక్షిస్తుంది. అందు చేత ధర్మాన్ని నాశనం చేయ కూడదు. ఎవరికి వారే తమంత తాముగా నశించి పోవాలని కోరు కోరు కదా!

సత్యమేవ జయతే నానృతం
సత్యేన పంథా వితతో దేవయానః
యేనా క్రమం త్యషయో హ్యాయప్త కామా
యత్ర త త్సత్యస్య పరమం నిధానమ్

సత్యమే జయిస్తుంది. అసత్యం కాదు. సత్యం వలన దేవతల మార్గం కనిపిస్తుంది. సత్యం వలన మహర్షులు కోరికలు లేని వారై పరమేశ్వరుని పొంద గలుగు తున్నారు. ఈశ్వరుడు సత్య స్వరూపుడు.

అహింసా పరమో ధర్మః
తథా హింసా పరం తవః
అహింసా పరమం జ్ఞానం
అహింసా పరమార్జనమ్

అహింస గొప్ప ధర్మం. గొప్ప తపం. మంచి జ్ఞానం. గొప్ప సాధన.

ధనమార్జాయ కాకుత్స
ధన మూల మిదం జగత్
అంతరం నాభి జానామి
నిర్ధనస్య మృతస్య చ

ఓ రామా! ధనాన్ని సంపాదించాలి. ఎందు కంటే ధనంతో తోనే లోకమంతా ఉంది. ఈ విషయం లోని ఆంతర్యం గమనించాలి. ధనం లేని వాడు మృతునితో సమానం.

అపి స్వర్ణ మయీ లంకా
న మే రోచతి లక్ష్మణ!
జననీ జన్మ భూమిశ్చ
స్వర్గాదపి గరీయసి

సోదరా, లక్ష్మణా! ఈ లంక బంగరు మయ మయిన దైనప్పటికీ నాకు నచ్చదు. ఇక్కడ ఉండ లేను. ఎందుకంటే, తల్లి, పుట్టిన ఊరు స్వర్గం కంటె గొప్పవి కదా!

*(సశేషం)*

## పంచకోశములు



*గిరిధర్ గారు, సిద్ధ గురువులు శ్రీ బదరీ నారాయణ గారు మరియు శ్రీ లెస్లీ టెంపుల్ థరెస్టన్ లు అనుగ్రహించిన ఆధ్యాత్మిక అన్వేషకుడు.*

పంచ కోశాలు అనే తొడుగులు ఆత్మ ని కప్పి ఉన్నాయి. ఈ పంచ కోశాలకి వరుసగా అన్నమయకోశము, ప్రణామయకోశము, మనోమయకోశము, విజ్ఞానమయకోశము మరియు ఆనందమయకోశము అని పేర్లు. మనం మన రెండు కళ్లతో చూసే మాంసం, ఎముకలు, అవయవాలు, కణజాలాలు, నరాలు మరియు శరీర వ్యవస్థలకు అన్నమయకోశము అని పేరు. జీవించడానికి ఆధారమైన ప్రాణం స్థూల శరీరంలోకి ప్రవహిస్తు ఉంటుంది అని నమ్మకము. వ్యక్తి మరణించిన తర్వాత, ఈ ప్రాణశక్తి శరీరం నుండి వెళ్లిపోతుంది. మనోమయకోశము భావోద్వేగాలు, భావాలు, ఇష్టాలు, అయిష్టాలు, కోరికలు మరియు భయాలను కలిగి ఉంటుంది. విజ్ఞాన మాయ కోశం అంతర్గత మనస్సాక్షి, మరియు మేధస్సు వంటి ఉన్నతమైన తెలివిని కలిగి ఉంటుంది. ఆనందమయ కోశం, నిద్రలో విస్తరిస్తుంది. ఆనందమయ కోశం నిద్రలో ఆనందకరమైన అనుభూతిని కలిగిస్తుంది.

ఈ పంచకోశాలను శరీరాలుగా కూడా సూచిస్తారు. అన్నమయ కోశం మరియు ప్రాణమయ కోశం అనేవి 5 మూలకాలతో (భూమి, అగ్ని, నీరు, ఆకాశం మరియు అంతరిక్షం ) ఏర్పడినవి. ఈ రెండు కోశాలను కలిపి స్థూల శరీరము అంటారు. మనోమయ కోశము మరియు విజ్ఞానమయ కోశములను కలిపి సూక్ష్మ శరీరము అని అంటారు. సూక్ష్మ శరీరము సూక్ష్మ పంచ భూతాలతో రూపొందించబడింది మరియు ఇంద్రియాలని, అంతఃకరణాలను కలిగి ఉంటుంది. మనో, బుద్ధి, చిత్త, అహంకారాలను అంతఃకరణ అని అంటారు. ఆనందమయ కోశానికి కారణ శరీరము అని పేరు. ఒక వ్యక్తి చనిపోయినప్పుడు స్థూల శరీరాన్ని వదిలివేస్తాడు. సూక్ష్మశరీరము కూడా వదలివేయబడుతుంది కానీ దానిలోని వాసనలు అంటే నెరవేరని కోరికలు, రాగ ద్వేషాలు ఒక బీజ రూపంలో ఆనందమయకోశములో నిల్వ చేయబడతాయి. వీటిని సంస్కారాలు అంటారు. జీవి పునర్జన్మ తీసుకున్నప్పుడు, ఈ వాసనలు కొత్త శరీరంలోకి పునరుద్ధరించబడతాయి. ఆత్మ ఈ కోశాలు కంటే భిన్నమైనదని గ్రంథాలు (వేదములు) చెబుతున్నాయి.

సాధకుడు ఆత్మవిచారణ ద్వారా అతను తన శరీరం కాదు, తన బుద్ధి కాదు, తన మానస్సు కాదు, లేదా అతని కోరికలు మరియు భయాలు కాదు అని తెలుసుకోవలెను. విముక్తిని (మోక్షమును) పొందేందుకు విచక్షణ ద్వారా తన శరీరాలను శుద్ధి చేసుకోవాలి. సూక్ష్మ శరీరాన్ని శుద్ధి చేయడానికై సత్వగుణమును పెంపొందించుకొని కోరికలు, రాగ, ద్వేషాలు మరియు ప్రాపంచిక విషయాల పట్ల వైరాగ్య భావముతో ఉండాలి. ఈ శరీరాలన్నీ ఆత్మను కప్పి ఉంచడం ద్వారా అవే ఆత్మ అని తప్పుడు అభిప్రాయాన్ని సృష్టిస్తాయని సాధకకుడు అర్థం చేసుకొని గ్రహించాలి, విశ్వంలో అంతర్లీనంగా ఉన్న మరియు అకారణంగా ఉన్న సత్చితానందమైన ఆత్మని విచక్షణపూరితముగా గ్రహించవలెను.

# ఐక్యవేదిక విశేషాలు

## "సీతాకోకచిలుక" వేడుకలను నిర్వహించనున్న ఐక్యవేదిక

తొలి సారిగా శ్రీకాకుళం, విశాఖపట్నం పట్టణాల్లో శిష్టకరణం ఐక్యవేదిక బహుళ సదస్సులు నిర్వహిస్తోంది.

ఈ సదస్సుల యొక్క ముఖ్యాంశం వ్యవస్థాపకుల పాల్గొనడం. వారి వారి సేవలు, ఉత్పత్తులు గురించి మాట్లాడటమే కాక, వారికి అవసరమైన పెట్టుబడులు, భాగస్వామ్యాలు, ఫ్రాంచైజీలు మొదలైన వాటిని కవర్ చేస్తూ వారి ప్రజంటేషన్ లను ఇవ్వడం జరుగుతుంది.

అలాగే, వివాహ వేదిక, వెబ్ సైట్ & సోషల్ మీడియా, మరియు లేఖ వంటి ఇతర అంశాలను కూడా కవర్ చేయాలని ఐక్యవేదిక యోచిస్తోంది.

ఇతర వార్తల్లో, డిసెంబర్ వారాంతపు శనివారం సమావేశాలలో, వివాహవిషయాల విషయం ముఖ్యంగా వివిధ సంఘాలు మరియు వ్యక్తుల చే నిర్వహించబడుతున్న వివిధ ప్రొఫైల్ రిపోజిటరీలను సమీకృతం చేయడానికి సంబంధించి చర్చించబడింది. ఒక సమావేశంలో, రాబోయే "సీతాకోకచిలుక" వేడుకలపై మేధోమథనం జరిగింది

## వివిధ కార్యక్రమాల్లో ఐక్యవేదిక సభ్యులు










ఎగువ ఎడమ నుండి సవ్యదిశలో: సురేష్ డబ్బీరు, రాజేష్ అంపాలం, భరత్ వికాస్, యజ్ఞ వివేక్, దుర్గా చరణ్, చేతన్ కుమార్, సందీప్ కొట్టకి, మరియు శ్రవణ్ రాయగడ.

## అంతర్జాలంలో ఐక్యవేదిక

https://skiv.online
https://sistakaranam.org

https://skiv.online/VivahaVedika

https://www.facebook.com/sistakaranam.community

https://www.instagram.com/sistakaranamikyavedika/

https://www.youtube.com/channel/UC7k8ebZmWxbBxj3m69x4OVQ

## లేఖ బృందం

**ముఖ్య సంపాదకులు**



చంద్రబాబు జేవీ
80748 00939,
jvcbabu@gmail.com

**ప్రచురణ కర్త**



నరహరినాథ్ శేఖరమంత్రి
98814 03533
naraharinath@hotmail.com

**సహ సంపాదకులు**



వందన ఆదివిష్ణు
80560 18566



చంద్రమౌళి డబ్బీరు
70139 42649



అవిలాల శ్రీధర్
70757 35811



రవి కరకవలస
96522 33372

**గౌరవ సంపాదకులు**



సదాశివుని లక్ష్మణ రావు
92477 83307

**ఉప సంపాదకులు**



అనంత ప్రసాద్ డొంకాడ
99634 36716

**ప్రాంతీయ**



నరేష్ దశిమంత్రి
ప్రజా సంబంధాలు
96405 67625



నరసింహారావు మంత్రి
ముఖాముఖీ సమన్వయకర్త
87127 15448



సత్యనారాయణ మూర్తి పి.
ఆంధ్ర ప్రదేశ్/తెలంగాణ
95058 13468



బాల గంగాధర్ మంత్రి
ప. బెంగాల్
90467 86101



మహేశ్వర్ నాగుమంత్రి
ఛత్తీస్ గఢ్
98930 31580



శ్రీనివాస లుంబూరు
ఛత్తీస్ గఢ్
78694 79400

## లేఖ పిలుస్తోంది

మన శిష్టకరణ సభ్యులందరి మధ్య అనుసంధానాన్ని పునర్నిర్మించడం, మన సమిష్టిభావనను పెంపొందించడమే ఈ వార్తాలేఖ వెనక ఉన్న ముఖ్యోద్దేశం. మీ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి, విజయాలను పంచు కోవటానికి మరి వార్తలను పంచు కోవడానికి ఈ లేఖ వేదికగా పనిచేస్తుంది.

ఈ లేఖ PDF ఫార్మెట్ లో వస్తుంది. మీ తరుపున మీకు తెలిసిన మన కమ్యూనిటీ సభ్యులతో అది పంచుకోవాలని మా అభ్యర్థన.

మీలో ప్రతి ఒక్కరూ కూడా లేఖకు సహకారం అందించడాన్ని స్వాగతిస్తున్నాం. మీరు ఏదైనా పంచుకోవాలని అనుకున్నా, లేదా ప్రతి సంచికకు కంట్రిబ్యూషన్ చేయాలని కోరుకున్నా, మమ్మల్ని సంప్రదించండి.